నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
గురువారం | ఏప్రిల్ 03, 2025 | www.navatelangana.com

కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడిని కలిసిన ఎంపీ కావ్య

- ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్‌కు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి:



మామునూరు ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్, ఎయిర్‌క్రాఫ్ట్ కార్యకలాపాలను వేగవంతం చేయాలని ఢిల్లీలో కేంద్ర పౌర విమానయన శాఖా మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడిని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఇటీవల వరంగల్ మామునూర్ ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్‌కు ఆమోదం తెలిపినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. వరంగల్ మామునూరు ఎయిర్‌పోర్ట్ డెవలప్‌మెంట్, ఎయిర్‌క్రాఫ్ట్ కార్యకలాపాలను వేగవంతం చేయాలని ఈ సందర్భంగా ఎంపీ కోరారు. మామునూరు ఎయిర్‌పోర్ట్ నిర్మాణం కొరకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని వెల్లడించారు. ఎయిర్ పోర్టు భూసేకరణకు తెలంగాణ సర్కార్ రూ.205 కోట్లు విడుదల చేసిందని పేర్కొన్నారు. మామునూరు ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన మౌళిక సదుపాయాలను,పెద్ద విమానాల కార్యాచరణను త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రిని వరంగల్ ఎంపీ అభ్యర్థించారు. ఈ సందర్భంగా, రామ్మోహన్ నాయుడు వరంగల్ విమానాశ్రయ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్నట్లు, రోడ్డు కనెక్టివిటీ, మౌళిక వసతుల కల్పన, భూ సేకరణ అనంతరం విమాన రాకపోకలు ప్రారంభించేందుకు సిద్ధంగా ఉన్నట్లు స్పష్టం చేశారు.

వర్ధన్నపేటలో పాదయాత్ర చేసిన ఎమ్మెల్యే కేఆర్, నాయకులు

నవతెలంగాణ-వర్ధన్నపేట



ఏఐసీసీ పీసీసీ ఆదేశాల మేరకు వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలో ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున బుధవారం పాదయాత్ర నిర్వహించారు. జై బాబు జై భీమ్ జై సంవిధాన్‌పై అవగాహన కల్పిస్తూ కొత్త బస్టాండ్ నుంచి పిరంగడ్డ వరకు పాదయాత్ర నిర్వహించారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వరద రాజేశ్వర్‌రావు, టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కేఆర్ దిలీప్ రాజ్ స్టేట్ కో-ఆర్డినేటర్ పులి అనిల్, పలువురు అంబేద్కర్ విగ్రహానికిపూలమాల వేసి నివాళులర్పించి పరిరక్షణ యాత్రను ప్రారంభించారు. రెండు కిలోమీటర్లకు పైగా పాదయాత్ర నిర్వహించిన అనంతరం అంబేద్కర్ సెంటర్ వద్ద డీజే పాటలతో కార్యకర్తలు డాన్సులు వేశారు. ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మహిళలతో కలిసి పాటతో అడుగులు కలిపారు. అనంతరం ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వర్ రావులు మాట్లాడారు. భారతదేశ రాజ్యాంగం అమలుకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈకార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడా బాబులు ముఖ్యమన్నారు.రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్, వర్ధన్నపేట మండల అధ్యక్షులు ఎద్దు సత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అబ్బిలి రాజారెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భాను ప్రసాద్, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తూళ్ళ రవి, నాయకులు శ్రీపాద సతీష్, తీగల సునీత, అక్బర్ ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ, డివిజన్ నాయకులు, కార్యకర్తలు యూత్ కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వ్యాపారులు సమన్వయంతో ముందుకువెళ్లాలి

- 27వ డివిజన్ కార్పొరేటర్ అనిల్ కుమార్

నవతెలంగాణ-కాశిబుగ్గ



వరంగల్ కూరగాయల మార్కెట్ వ్యాపారులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం వరంగల్ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్పొరేటర్ అనిల్ మాట్లాడుతూ లక్ష్మీపురం కూరగాయల మార్కెట్ ఎంతో ప్రసిద్ధిగాంచిందని, ఈమార్కెట్ ద్వారా వేలాదిమంది ఉపాధి పొందుతున్నారన్నారు. గత సంవత్సరంలో ఉన్న కూరగాయల మార్కెట్ కమిటీ కాలపరిమితి పూర్తయినప్పటికీ కొత్త కమిటీని ఎన్నుకోలేదన్నారు. మార్కెట్‌లో గతంలో జరిగిన పూర్తి సమాచారం స్థానిక ఎమ్మెల్యే కొండ సురేఖ, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్‌రావు వద్ద ఉందన్నారు. కొండా దంపతుల ఆదేశానుసారం కార్మిక, కర్షక వాణిజ్య వ్యాపారులందరూ ఏకాభిప్రాయంతో నూతన కమిటీని ఏర్పాటు చేసుకుని ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలన్నారు. భవిష్యత్తులో ఎలాంటి తప్పిదాలు పొరపాట్లు జరగకుండా మంచి కమిటీని ఏర్పాటు చేసుకొని మార్కెట్ సమగ్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. అదేవిధంగా మార్కెట్‌కు టెండర్ల ద్వారా వచ్చిన డబ్బులలో ఎలాంటి గోల్‌మాల్ జరగలేదని త్వరలో ఏర్పాటు చేయబోయే నూతన కమిటీకి ప్రతి లెక్కను చూపిస్తామన్నారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, కూరగాయల మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు భారతి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పదవ తరగతి పరీక్షలు

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలో పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా ముగిశాయని మండల విద్యాశాఖ అధికారి ఎం. అనురాధ తెలిపారు. మార్చి 21వ తేదీ నుండి ఏప్రిల్ 2 వరకు నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పదవ తరగతి పరీక్షలు ముగిసాయని, మొత్తం పదవ తరగతి విద్యార్థులు 354 మందికి 354 మంది హాజరై పదవ తరగతి పరీక్షలు రాశారన్నారు. పదవ తరగతి పరీక్షలు ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ఎస్సై గోవర్ధన్, పోలీస్ సిబ్బందికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని కోరారు.



రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ.

నవతెలంగాణ-నల్లబెల్లి



మండల కేంద్రంలోని రేషన్ షాప్ నెంబర్-3లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం నర్సంపేట ఆర్‌డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్వాయి శ్రీనివాస్‌లు ప్రారంభించి వినియోగదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబం సన్నబియ్యమే తినాలనే ఉద్దేశంతో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించగా బుధవారం మండల కేంద్రంలోని రేషన్ షాపులో నర్సంపేట ఆర్‌డీవో ఉమారాణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పల్వాయి శ్రీనివాస్‌లు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి నిరుపేదకు సన్న బియ్యం అందాలనే ఉద్దేశంతో ప్రతి రేషన్ షాపుకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసి ప్రతి కుటుంబానికి అందిస్తున్న ప్రభుత్వం కాంగ్రెస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఉప్పు కృష్ణ, రేషన్ షాపు డీలర్ నీల రమాదేవి వెంకన్న, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు బత్తిని మహేష్, మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పేదలందరికీ సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

- వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

పేదలందరికీ సన్న బియ్యం అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. మండలంలోని రోళ్లకల్, కల్లెడ, ఏనుగల్లులో బుధవారం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నం బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవాడీ ఇంటికి సన్నబియ్యం చేరాలన్న గొప్ప సంకల్పంతో చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారన్నారు. ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా దారిద్రరేఖకు దిగువనున్న పేదవారికి ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్నబియ్యం అందజేసే కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని 2కోట్ల 61లక్షల మందికి పేదలకు తలకు ఆరు కిలోల సన్నబియ్యం అందజేస్తున్నామని తెలిపారు. అందుకు రూ.10600 కోట్లు కేటాయించిందని, అయినప్పటికీ ఎన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చయినా ప్రభుత్వం భరిస్తుందన్నారు. వర్ధన్నపేట నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 2,70,148 మంది పేదలకు ఆరు కిలోల చొప్పున సన్న బియ్యం అందిస్తున్నట్లు చెప్పారు. ఈసారి యాసంగిలో కూడా అత్యధికంగా దిగుబడి వచ్చే పరిస్థితి ఉందని, రైతుల శ్రమ ఎక్కడికీ పోదన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 10 నెలల్లో 25 లక్షల మంది రైతులకు రూ.21 వేల కోట్ల మేరకు రుణమాఫీ చేశామని, రూ.7,625 కోట్ల మేరకు రైతు భరోసా చెల్లించామన్నారు. రైతు భరోసా రూ.10 వేల నుంచి 12 వేలకు పెంచిన గొప్ప ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరకుడు వెంకటయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి



అనిల్‌రావు, నాయకులు బీలునాయక్ ఆర్‌డీవో సత్యపాల్ రెడ్డి, తహసిల్దార్ టి.వెంకటస్వామి, ఎంపీడీవో శంకర్‌నాయక్, రేషన్ డీలర్లు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

మండల కేంద్రంలోని స్థానిక కేజీబీవీ పాఠశాలను బుధవారం వర్ధన్నపేట ఎమ్మెల్యే సందర్శించి విద్యార్థుల సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజన సదుపాయాలు అందుతున్నాయా అని తెలుసుకున్నారు.

ఏనుగల్లులో నారాయణరావుకు ఎమ్మెల్యే పరామర్శ

మండలంలోని ఏనుగల్లులో వరంగల్ ఎఎంసీ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కళ్లపెల్లి నారాయణ రావు తల్లి సుభద్రా దేవి మరణించగా బుధవారం ఎమ్మెల్యే నేరుగా వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈకార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రజతోత్సవ మహాసభ పనులు ప్రారంభం





- పాల్గొన్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ విప్ దాస్యం, మాజీ ఎమ్మెల్యేలు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి/ఎల్కతుర్తి:

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ మహాసభ పనులను బుధవారం శాస్త్రోక్తంగా పూజలు చేసి హనుమకొండ జిల్లా అధ్యక్షులు , మాజీ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్సీలు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, సభా పర్యవేక్షకులు మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంత రావు, మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్, పెద్ది సుదర్శన్‌రెడ్డి, పార్టీ పెద్దలు గ్యాదరి బాలమల్లు, శ్రీనివాస్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎల్కతుర్తి మండల కేంద్రానికి ఆనుకొని ఉన్న చింతలపల్లి గ్రామ శివారు వ్యవసాయ భూముల్లో సభా వేదిక నిర్మాణ పనులకు కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్ర సాధనే ధ్యేయంగా ఏర్పడిన పార్టీ నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ తెలంగాణ కోసం తెగించి కొట్లాడిన, త్యాగాలు చేసిన నాయకులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రధాత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. 14 ఏండ్లు తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, సాధించిన తెలంగాణను దేశంలోనే నంబర్ వన్‌గా నిలిపిన నాయకుడు కేసీఆర్ తెలంగాణ ప్రజలకు సుపరిపాలన అందిం చారన్నారు. 15 నెలలుగా తెలంగాణ ప్రజల గొంతుకగా, ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ కాంగ్రెస్ అసమర్థ పాలనపై పోరాడుతుందన్నారు. తెలంగాణ కోసం కొట్లాడిన పార్టీ రజతోత్సవ వేడుకలకు వరంగల్ వేదిక కావడం సంతోషంగా ఉందన్నారు. సభను విజయంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. లక్షలాది మంది సభకు స్వచ్ఛందంగా తరలి వస్తారన్నారు. మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల పండుగను ఎల్కతుర్తి గడ్డ మీద నిర్వహించుకోవడం, ఇందుకు అవకాశం ఇచ్చిన కేసీఆర్ ధన్యవాదాలు తెలిపారు. సభను నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చిన రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ దాదాపు 160 ఎకరాల్లో సభను నిర్వహించనున్నామని అందుకు సంబంధించిన పనులకు నేడు అంకురార్పణ చేశామన్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ఉద్యమంలో, సాధించిన తెలంగాణ అభివృద్ధిలో ఓరుగల్లుకు ప్రముఖ ప్రాధాన్యతను ఇచ్చారని, నాడు ఉద్యమంలో, నేడు తెలంగాణ ప్రజల కోసం ప్రతిపక్షంలోనూ ప్రజల గొంతుకై వినిపించేందుకు వరంగల్ గడ్డ వేదిక కానుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, చల్లా ధర్మారెడ్డి, శంకర్ నాయక్, మాజీ చైర్మన్లు మర్రి యాదవ రెడ్డి, వాసుదేవ రెడ్డి, సతీష్ రెడ్డి, భరత్ కుమార్ రెడ్డి, చింతం సదానందం, యువ నాయకులు వొడితల ఇంద్రనీల్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సోదా కిరణ్, నాయకులు నరెడ్ల శ్రీధర్, కొండపాక రఘు, రాకేష్ రెడ్డి, పులి రజినీకాంత్, జోరిక రమేష్, రామ్మూర్తి, చింతల యాదగిరి, స్థానిక ఎల్కతుర్తి నాయకులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా ముగిసిన పది పరీక్షలు

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలో పదవ తరగతి పరీక్షలు బుధవారంతో ప్రశాంతంగా ముగిశాయని పర్వతగిరి మండల విద్యాశాఖాధికారి గాయపు లింగారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. మండల వ్యాప్తంగా 536 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానుండగా ముగ్గురు విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. మొత్తం మూడు సెంటర్లలో పరీక్షలు జరిగాయన్నారు. మండలం లోని జెడ్పీఎస్ఎస్ పర్వతగిరి, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ మూడు సెంటర్ల చీఫ్ సూపరెండెంట్ లకు డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు ఇన్విజిలేటర్లకు ఆయన అభినందనలు తెలిపారు.

హెచ్‌సీయూ భూముల అమ్మకాన్ని విరమించుకోవాలి

- సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి సీహెచ్. రంగయ్య

నవతెలంగాణ-కాశిబుగ్గ



హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని సీపీఐ(ఎం) వరంగల్ జిల్లా కార్యదర్శి చింతమల్ల రంగయ్య అన్నారు. బుధవారం విడుదల చేసిన ప్రకటనలో రంగయ్య మాట్లాడుతూ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై, విద్యార్థి యూనియన్ నాయకులపై పోలీసుల అక్రమ అరెస్టులు, నిర్బంధాలు ఆపాలన్నారు. విద్యాభివృద్ధి కోసం యూనివర్సిటీ అభివృద్ధి కోసం కేటాయించిన భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమ్ముకొని నిధులు సమకూర్చుకోవడం దారుణమన్నారు. ప్రభుత్వాలు నిధులు రాబట్టుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించుకోవాలి కాని కార్పొరేట్ శక్తులకు కొమ్ముకాసే విధంగా ప్రభుత్వ భూములను అమ్ముకోవడం సరైన విధానం కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు, విద్యార్థులకు మేలు చేస్తుందని ఆశించి గత ప్రభుత్వాన్ని ఓడించి, కాంగ్రెస్ పార్టీని గద్దెనెక్కిస్తే అహంకారపూరితంగా వ్యవహరించడం సరైన విధానం కాదన్నారు. ప్రతిపక్ష పార్టీలు, విద్యార్థి సంఘాలు, అభ్యుదయ సామాజిక సంఘాలన్ని భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని కోరుతుంటే ప్రభుత్వం దుందుడుకుగా వ్యవహరించడం మంచిది కాదన్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా, రాజ్యాంగబద్ధంగా ప్రభుత్వాల చర్యలను ప్రశ్నిస్తే వారిని పోలీసులతో అక్రమ అరెస్టులు చేయించడం కేసులు పెట్టించడం వారిపై రాక్షసంగా ప్రవర్తించడం ప్రజాస్వామ్య ప్రక్రియలో మంచి పని కాదని, ఇది నిరంకుశత్వాన్ని చూపిస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించి యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని నిలిపివేయాలని లేదంటే భవిష్యత్తులో కాంగ్రెస్ ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసి ఉంటుందని రంగయ్య హెచ్చరించారు.



నారాయణ రావుకు ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మేనత్త, వరంగల్ ఏనుమాముల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తక్కలపల్లి నారాయణ రావు తల్లి తక్కలపల్లి సుభద్ర దేవి ఇటీవల మరణించగా బుధవారం జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం లోని ఏనుగల్లు గ్రామానికి స్వయంగా వెళ్లి సుభద్ర దేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు,ప్రదీప్ రావు,మరియు జనగామ జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువును సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

ఎల్ఆర్ ఎస్ ఫీజును 25 శాతం చెల్లించేందుకు ఈ నెల 30 వరకు ప్రభుత్వం గడువును పొడిగించినట్లు ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీఓ పాక శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలం లోని పర్వతగిరి, అన్నారం షరీఫ్, చింత నెక్కొండలో అధిక శాతంలో వున్నాయని ఆయా గ్రామాల ప్రజలు ఎల్ఆర్ఎస్ గడువును వినియోగించుకోవాలని తెలిపారు.

ఆధునిక టెక్నాలజీతో చెత్త నుండి వేరు చేస్తున్న పద్ధతుల పరిశీలన



నవతెలంగాణ-వరంగల్

జీహెచ్ఎంసి పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డును వరంగల్, హనుమకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాకడేలు బుధవారం సందర్శించారు. జీహె చ్ఎంసీలో అమలవుతున్న ఘన వ్యర్థాల నిర్వహణ పద్ధతి, చెత్త నుంచి విద్యుత్తు తయారీ, చెత్త ట్రాన్స్‌ఫర్ తయారీ స్టేషన్లను వారు పరిశీలించారు. హైదరాబాద్ లోని వివిధ డివిజన్ల నుండి చెత్తను ఏ విధంగా తరలిస్తున్నారు, డంపింగ్ యార్డు వద్ద ఎలాంటి పద్ధతులను అనుసరిస్తు న్నారు, చెత్తను ఏ విధంగా రీసైక్లింగ్ చేస్తున్నారనే విషయాలను క్షేత్రస్థాయిలో ఇరువురు కలెక్టర్లు, కమిషనర్ అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా హనుమకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్య శారదలు మాట్లాడుతూ చెత్తతో విద్యుత్‌ను ఉత్పత్తి చేయడం అద్భుతమన్నారు. హైదరాబాద్‌లోని చెత్తను జవ హర్‌నగర్ డంపింగ్ యార్డ్‌కు తరలించి ఆధునిక టెక్నాలజీతో అద్భుతాలు సృష్టించడం అభినందనీ యమని కలెక్టర్లు కొనియాడారు. ఈకార్యక్రమంలో జీడబ్ల్యూ ఎంసీఎస్ ఇ.ప్రవీణ్ చంద్ర, సీఎంహెచ్‌వో డాక్టర్ రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ సివిల్ జడ్జీని కలిసిన బార్ అసోసియేషన్

నవతెలంగాణ-నర్సంపేట



జూనియర్ సివిల్ జడ్జీ బి.వెంకటచంద్రను బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గం బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఇటీవల బార్ అసోసియేషన్ 2025- 26 నూతన కార్యవర్గం ఎన్నిక కాగా బుధవారం కోర్టులో జడ్జీకి పుష్పగుచ్చం అందజేశారు. సీనియర్ న్యాయవాదులు నూతన కార్యవర్గాన్ని పరిచయం చేసారు. నూతన కార్యవర్గానికి జడ్జి వెంకట చంద్ర శుభాకాంక్షలు తెలిపారు. కేసులు త్వరితగతిన పరిష్కరించడానికి నూతన కార్యవర్గం కృషి చేయాలని సూచించారు. ఈకార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొడిదెల సంజయ్ కుమార్, సీనియర్ న్యాయవాదులు పింగిలి మాధవ రావు, అంబటి శ్రీనివాస్, తొగరు నరసింహారెడ్డి, కొమ్ము రమేష్ యాదవ్, పుట్టపాక రవి, ఆర్ లక్ష్మీ నారాయణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మోటూరి రవి, కోశాధికారి దాస్యం రంగనాధస్వామి, ఈసీ మెంబర్‌లు బొడ్డుపెల్లి అజయ్, మంకాలి ప్రభాకర్, నారగోని రమేష్, సిలువేరు కిరణ్ కుమార్, ఠాకూర్ సునీత, అంబటి రాజ్ కుమార్, పొనుగోటి అజయ్, బొట్ల పవన్, నాగుల రమేష్, కందకట్ల వీరేష్, భూక్య సురేష్ తదిరులు ఉన్నారు.

రజితోత్సవ సభను విజయవంతం చేయాలి



నవతెలంగాణ-దామెర / పరకాల

ఎలుకతుర్తిలో ఈనెల ఏప్రిల్ 27న జరుగనున్న బిఆర్ఎస్ రజితోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అభిమానులకు ప్రజలకు అనుబంధ సంఘాలకు హనుమకొండ లోని నివాసంలో నియోజకవర్గ స్థాయి నాయకులతో సమన్వయ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మోసపూరిత హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను మరిచి ప్రజలను మోసం చేసిందని అన్నారు. ఈనెల 27న ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభకు ప్రతి గ్రామం నుండి తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-శాయంపేట



చట్టాలపై ప్రతి ఒక్క మహిళా అవగాహన కలిగి ఉండాలని సఖి లీగల్ అడ్వైజర్ శ్రీదేవి అన్నారు. బుధవారం మండలంలోని పెద్దకోడెపాక గ్రామంలోని వివో కమ్యూనిటి హాల్లో మహిళ శిశుసంక్షేమ శాఖ, సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సఖి లీగల్ అడ్వైజర్ శ్రీదేవి మాట్లాడుతూ సఖి సెంటర్ ద్వారా కౌన్సిలింగ్ సహాయం వైద్య సహాయం పోలీస్ సహాయం తాత్కలిక వసతి న్యాయ సహాయం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సఫ్ కేస్ వర్కర్ అనూష సిని ప్రభాకర్, విటన్ విజయ మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ వర్ధంతి

నవతెలంగాణ-నక్కలగుట్ట



బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో మాజీ చీఫ్ విప్, జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ దక్కన్‌గడ్డపై మొదటిసారిగా బహుజన రాజ్యాన్ని స్థాపించిన తొలి బహుజన పోరాటయోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, సోదాకిరణ్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, బీఆర్ ఎస్ పార్టీ జనార్ధన్‌గౌడ్, పులిరజినీకాంత్, సల్వాజీ రవీందర్రావు, ఇమ్మడి లోహిత, రాజు, పున్నం చందర్, రఘు, ఖలీల్, శ్రీనివాస్, రాజు, జెకే.వసంత్, దేవమ్మ, సంపత్, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

భక్తాంజనేయ స్వామి పాలకవర్గ ప్రమాణ స్వీకారం

నవతెలంగాణ-పరకాల



మల్లక్కపేట శ్రీ భక్తాంజనేయ స్వామి ఆలయంలో శ్రీ భక్తాంజనేయ స్వామి పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం చేయడం జరిగింది. ఆలయంలో జరిగిన పాలకవర్గ కమిటీ ప్రమాణ స్వీకారం అనంతరం కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నూతనంగా ఎన్నికైన ప్రమాణ స్వీకారం చేసిన నూతన చైర్మన్ అంబీర్ మహేందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో నాకు ఈ పదవి బాధ్యతలు ఇచ్చిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డికి కతజ్ఞతలు తెలిపారు. ఇకనుండి ఆలయ అభివద్ధి కోసం ఎమ్మెల్యే సహకారంతో నిబద్ధత కోసం కషి చేస్తానని తెలిపారు.

భూముల అమ్మకాన్ని వెనక్కి తీసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని సిఎం రేవంత్ రెడ్డి వెనక్కి తీసుకోవాలని బిఆర్ఎస్వీ రాష్ట్ర నాయకులు కొమ్ముల శివ అన్నారు. మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరికిల్ల ప్రసాద్, పెద్దిరెడ్డికృష్ణారెడ్డి కూతాటి రమేష్ అరికిల్ల వెంకట్, తట్ల సాయి, దైనంపల్లి రాజేష్, నితిన్, తుత్తుర్ల శశి పాల్గొన్నారు.

శ్రీరామనవమి ఉత్సవాల కరపత్రాల విడుదల

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని శ్రీ మత్స్యగిరి స్వామి ఆలయంలో ఈ నెల 6న నిర్వహించే శ్రీరామనవమి ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని బుధవారం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి, అర్చకులు ఆరుట్ల కష్ణమాచార్యులు. అడ్వకేట్ లెక్కల జలెందర్ రెడ్డిలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ భిక్షపతి మాట్లాడుతూ ఈ నెల 6న నిర్వహించే శ్రీసీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవానికి ఉదయం 10.30 గంటలకు తలంబ్రాలు తీసుకొని రావడం 11గంటలకు కంది శ్రీనివాస్ రెడ్డిచే ధార్మిక ఉపన్యాసం మధ్యాహ్నం 12.05 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణోత్సవం అంగరంగా వైభంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో నీల సమ్మిరెడ్డి, గిద్దమారి సురేష్, కోమటి గణేష్, గొట్టిముక్కల, సుమన్, బత్తుల రాజేష్, నీల రంగారెడ్డి పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం సభ్యత్వ నమోదు ప్రారంభం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు కందగట్ల హరికృష్ణ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు కందగట్ల ప్రకాష్ పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు కందగట్ల తిరుపతి, ప్రధాన కార్యదర్శి కందగట్ల ప్రవీణ్, మండల కమిటీ సభ్యుడు కుసుమ రమేష్, సభ్యులు గుర్రం రమేష్, బంగ జోగయ్య, కందగట్ల రాజేష్, కొండబత్తుల సాంబయ్య, శంకరయ్య, నవీన్, చంద్రప్రకాష్, బూర జనార్ధన్, బంక ప్రసాద్, శ్రీధర్, సాంబయ్య, రామలింగం, వెంకటయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తాళ్ల పద్మావతి ఒలంపియాడ్ పాఠశాల గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

తల్లా పద్మావతి ఒలింపియాడ్ పాఠశాల గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కాజీపేటలోని తల్లా పద్మావతి ఒలింపియాడ్ పాఠశాలలో యూకేజీ నుండి 1వ తరగతికి, 5వ తరగతి నుండి 6వ తరగతికి పదోన్నతి పొందుతున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో తల్లా పద్మావతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూట్స్ చైర్మన్ తల్లా మల్లెశం గ్రాడ్యుయేషన్ పొందిన విద్యార్థులను,వారి తల్లిదండ్రులను అభినందిస్తూ విద్యార్థులను ప్రపంచవ్యాప్తంగా సమర్థులుగా తీర్చిదిద్దడానికి పాఠశాలలో కళా ప్రమాణాల స్థాయిని కొనసాగించాలని అయన హామీ ఇచ్చారు. వివిధ ఒలింపియాడ్ మరియు ఇతర పోటీపరీక్షల్లో జాతీయ మరియు రాష్ట్ర స్థాయి ర్యాంకులను పొందిన విద్యార్థులను ఆయన అభినందించారు. టిపిఓఎస్ విద్యార్థులు విద్యారంగంలో మాత్రమే కాకుండా క్రీడలు, సాంస్కృతిక నృత్యం మొదలైన వాటిలో కూడా అనేక జాతీయస్థాయి బహుమతులు గెలుచుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు డాక్టర్ తాళ్ల వంశీ-చైతన్య, కో-ఆర్డినేటర్ అఫ్జలున్నీసా పాల్గొన్నారు.



జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి : సీఐ రంజిత్‌రావు

నవతెలంగాణ-శాయంపేట



నేడు పరకాలలోని లలిత కన్వెన్షన్ హాల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యలో నిర్వహించే జాబ్ మేళాకు శాయంపేట మండలం నుంచి అధిక సంఖ్యలో యువతి యువకులు పాల్గొనాలని శాయంపేట సీఐ రంజిత్‌అవు అన్నారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో బుధవారం యువకులకు జాబ్ మేళాకు హాజరైయ్యే విధంగా యువకులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిఐ రంజిత్‌అవు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల్లోని నిరుద్యోగ యువత మీ సర్టిఫికెట్లతో జాబ్ మేళాలో పాల్గొని మీకున్నటువంటి స్కిల్స్ (టెన్నికల్ లేదా నాన్ టెన్నికల్) ద్వారా ఉద్యోగాలు పొందాలని సూచించారు జాబ్ మేళా ఒక్కరోజు మాత్రమే ఉంటుందని. యువతి యువకులు అధిక సంఖ్యలో పాల్గొని ఉద్యోగ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్ కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు సాదు నాగరాజు యువకులు పాల్గొన్నారు.

హెచ్‌సియూ భూముల వేలం నిర్ణయం వెనక్కితీసుకోవాలి : సీపీఐ(ఎం)







నవతెలంగాణ-సుబేదారి

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల భూమి వేలం పాటను వెంటనే రద్దు చేయాలని తెలంగాణ ప్రభుత్వాన్నీ సీపీఐ(ఎం) హన్మకొండ జిల్లా నాయకులు సారంపెల్లి వాసుదేవరెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం హంటర్‌రోడ్డులోని టీఎస్‌యూటీఎఫ్ భవన్లో సీపీఐ(ఎం) హనుమకొండ మండల విస్తృతస్థాయి సమావేశం అలకుంట్ల యకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిలుగా వాసుదేవరెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బొట్ల చక్రపాణిలు హాజరై మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి సంబంధించిన 400 ఎకరాల భూములను రాష్ట్ర ప్రభుత్వం వేలంవేయడం ఆపాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భూములను వేలం వేయవద్దని పోరాటాలు చేస్తున్న నాయకత్వాన్ని పోలీసులతో దాడులు జరిపి అక్రమంగా అరెస్టు చేయడాన్నీ తీవ్రంగా ఖండించారు. అరెస్టుచేసిన వారిని వెంటనే విడుదల చేయాలన్నారు. అదేవిధంగా వన్యప్రాణులను కాపాడాల్సిన ప్రభుత్వమే బుల్డోజర్లతో జంతువులను హింసించడం సరికాదని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా పూర్వ విద్యార్థులైన డిప్యూటీ చీఫ్ మినిస్టర్ బట్టి విక్రమార్క, మరియు ఐటీ మినిస్టర్ దుద్దిల్ల శ్రీధర్ బాబు భూముల వేలంపై సీఎం రేవంత్ ని ప్రశ్నించకపోతే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం బుల్డోజర్లను వెనక్కి పంపి 400 ఎకరాలను తిరిగి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి అందించాలి లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతంచేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మంద సంపత్, దూడపాక రాజేందర్, నోముల కిషోర్, అలకుంట్ల మల్లయ్య శ్రీకాంత్, లాతీఫ్, కుమారస్వామి, భారతి, స్రవంతి, శ్వేతా, రాణి, సుకర్త తదితరులు పాల్గొన్నారు.

ఐనవోలు : సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాట ద్వారా అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని సెంట్రల్ యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా నేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య డిమాండ్ చేశారు. బుధవారం హెచ్‌సీ యూ భూముల వేలం పాటలు ఆపాలని డిమాండ్ చేస్తూ ఐనవోలు మండల కేంద్రంలో తెలంగాణ విగ్రహం దగ్గర సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. పోలీసులు సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కాడబోయిన లింగయ్య, మండల కమిటీ సభ్యులు కొంకాల నారాయణరెడ్డి, మడిగే నాగరాజు, దీకొండ ఉప్పలయ్య, గుండెకారి చిన్న మహేందర్, గబ్బెట రామ్ కుమార్, బొమ్మ కంటి యాకయ్య, లెంకలపల్లి నర్సయ్య, దీకొండ వనమ్మ, పోచమ్మ, ప్రమీల, సరోజన, పుష్ప నాయకులను అరెస్టు చేసి వ్యక్తిగత పూచి పై విడుదల చేశారు.

ఎన్జీవోస్ కాలనీ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని వ్యతిరేకిస్తూ బుధవారం సీపీఐ(ఎం)పార్టీ కాజీపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కాజీపేట్ తహసిల్దార్ ఆఫీస్ ముందు మండల కమిటీ సభ్యులు తొట్టే మల్లేశం అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి మండల కార్యదర్శి ఓరుగంటి సాంబయ్య మాట్లాడుతూ భూముల వేలాన్ని అడ్డుకున్న విద్యార్థులపై పోలీసులు పాశవికంగా దౌర్జన్యం చేయడం అరెస్టులు చేయడాన్ని సీపీఐ(ఎం) తీవ్రంగా ఖండిస్తుందన్నారు. అక్రమంగా అరెస్టుచేసిన విద్యార్థులను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను అమ్మడం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందన్నారు. కానీ నిలువ నీడ కోసం ప్రభుత్వ భూములలో పేదలు గుడిసెలు వేసుకుంటే ఆ గుడిసెలు తగలబెట్టి గుడిసెలు వేసుకున్న పేదలపై నిర్బంధాన్ని ప్రయోగిస్తుందన్నారు.

శాంతియుతంగా భూముల రక్షణ కోసం పోరాడుతున్న విద్యార్థులను, ప్రజా సంఘాల నాయకులను, ముఖ్యంగా సీపీఐ(ఎం) నాయకులను అన్ని జిల్లాల్లో అర్ధ రాత్రి 3గంటలకు అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించారని ఈ అక్రమంగావారిపై నమోదు చేసిన కేసులను తక్షణమే విరమించుకో వాలన్నారు. ఈ ధర్నాలో ఉప్పునపల్లి నాగేశ్వరరావు, కారు ఉపేందర్, మండల కమిటీ సభ్యులు జంపాల రమేష్, సంటిరవి, దాసరి అనిత, మషిక భారతి, ఉమా, పాల్గొన్నారు.

భారత రాజ్యాంగ పరిరక్షణకై కాంగ్రెస్ ఎంతకైనా సిద్ధం





వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

రాజ్యంగ పరిరక్షణలో భాగంగా జై బాపు, జై భీమ్, జై సంవి ధాన్ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళాలనే ఉద్దేశంతో అంబేద్కర్ ర చించిన రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలంటూ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం 47, 62, 63 డివిజన్ల లోకాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కాజీపేట చౌరస్తా నుండి రాజ్యాంగ పరిరక్షణ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ వారసత్వం, విలువలను కాపాడటానికి, దేశవ్యాప్తంగా గ్రామాలు, పట్టణాలను ఐక్యత, సామాజిక న్యాయం సందేశంతో అనుసంధానించడానికి ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. పార్లమెంట్ సాక్షిగా అంబేద్కర్‌ను, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అవమానపర్చింది బీజేపీఅన్నారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, సయ్యద్ విజయ శ్రీరజాలి, తోటవెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్లు సుంచు అశోక్, మొహమ్మద్ అబూబాకర్, గుంటికుమారస్వామి, వీరగంటి రవీందర్, జైభీం, జైబాపు జై సంవిధాన్ ఇంచార్జి డాక్టర్ పులి అనిల్‌కుమార్, జిల్లా అధికార ప్రతినిధి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ అంకుష్, డివిజన్ అధ్యక్షులు షేక్ అజ్గర్, పాలడుగుల ఆంజనేయులు, పోగుల సంతోష్, నాయిని లక్ష్మారెడ్డి, బంక సంపత్ యాదవ్, తమ్మిడి మానస, నాగపురి లలిత, అరూరిసాంబయ్య, రంగు సుదీర్, గుంటి స్వప్న, పోగుల శ్రీనివాస్, సిరిల్ లారెన్స్, దొంగల కుమారస్వామి, చీకటి ఆనంద్, బుర్ర బాబు రావు, రాం ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని కాంగ్రెస్ రాష్ట్ర కో-ఆర్డినేటర్, కార్యక్రమ పరకాల ఇంచార్జీ కూచన రవళి అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమం మండలంలోని కటాక్షపూర్, హౌజుబుజుర్గులో నిర్వహించగా ముఖ్య అతిథిగా కోఆర్డినేటర్ కూచన రవళిరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జైబాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి రాహుల్ గాంధీ పిలుపు నిచ్చారని అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యలు దేశ సమాజం క్షమించరాదని అన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదాన్ని క్షేత్ర స్థాయిలో బలంగా తీసుకెళ్ళాల్సిన అసవరం ఉందన్నారు. బీసి కులగణన, ఎస్సీవర్గీకరణ బిల్లుల ఆమోదం సామాజిక విప్లవం తీసుకువస్తుందన్నారు. జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో అందరు భాగస్వామ్యం కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కమలపూర్ రమేష్, ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బీరం సునంద సుధాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికిరాల వాసు, మండల అధికారి ప్రతినిధి ఎంఏ గఫూర్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజినీకర్, నియోజకవర్గ యూత్ కోఆర్డినేటర్ మాదాసి శ్రీధర్, మండల సమన్వయ కమిటీ, ముద్దం సాంబయ్య, బోరిగం సామి, మాజీ సర్పంచ్ కంచె రవికుమార్, ఎనక తల రవీందర్, అంబాటి రాజా స్వామి, రేవూరి జైపాల్ రెడ్డి, ఏరుకొండ రవీందర్ గౌడ్, పర్వతగిరి రాజు, ఉడుత మహేందర్, రేవూరి రణధీర్ రెడ్డి, ఆత్మకూరు మండల యూత్ అధ్యక్షులు తనుగుల సందీప్, గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్దం కష్ణ, ఎగితే లింగన్న, కిన్నెర చందు, ఏలియా, హౌజుబుజుర్గ గ్రామ మాజీ సర్పంచ్ షేక్ ఇమామ్, డైరెక్టర్ షేక్ నవీర్,నాయకులు దామెర రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలోనే పేదల దరికి సంక్షేమ పథకాలు





నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

వరంగల్ పశ్చిమ నియోజకవర్గం పెద్దమ్మ గడ్డలో బుధవారం రేషన్ షాప్ లో సన్నబియ్యాన్ని పేదలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని హనుమకొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు హన్మకొండ అంబేద్కర్ రాజు ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ రాజు మాట్లాడుతూ పేదప్రజలు సైతం సంపన్నులవలే కడుపునిండా భోజనం చేయాలని మంచి ఉద్దేశంతో ప్రభుత్వం సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయినప్పటి నుంచి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని పేదలందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. పెద్దమ్మ గడ్డలోని అత్యధికంగా నివాసం ఉండే పేద దళితులకు సన్నబియ్యం పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. పెద్దమ్మ గడ్డ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ప్రత్యేక కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తీగల సుదన్ చింతచింటూ చింత సజన్ కుమార్ హనుమకొండ కుమార్, హనుమకొండ వంశీ మేకల రాజేష్ ఎనుముల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పేదల ముఖాల్లో ఆనందం..

పెద్దమ్మ గడ్డ ప్రాంతంలో అత్యధిక శాతం మంది దళిత పేదలే నివసిస్తున్నారు. వీరిలో చాలామంది రోజువారి కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. రోజువారి వచ్చిన కూలి డబ్బులతో జీవనాన్ని సాగిస్తున్నారు. ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ తో పేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమలాంటి పేదవారి కడుపు నింపడం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఒక గొప్ప పథకాన్ని తీసుకువచ్చిందని హర్షం వ్యక్తం చేస్తున్నారు.

55వ డివిజన్‌లో...

హనుమకొండ చౌరస్తా : గ్రేటర్ పరిధిలోని భీమారంలో ఉచిత సన్నబియ్యం కార్యక్రమాన్ని 55 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు ఆర్‌డిఓ, తహసిల్దార్ చల్ల ప్రసాద్ లతో కలిసి ప్రారంభించి సన్న బియ్యాన్ని లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సంగాల ప్రేమ్ కుమార్, గ్రామ అధ్యక్షులు మార్కరాజు, బూర శ్రీకాంత్ గౌడ్, ఆకుల కుమార్, సంగాల పరమేష్, సంగాల చిట్టిబాబు, పెండ్యాల వీనస్, నరోత్తం రెడ్డి,కోటేశ్వర్, సంగాల రమేష్, పాల్, కొండం అశోక్, సాయి బాబా, జక్కుల రాజు,గడ్డం భగత్ తదితరులు పాల్గొన్నారు.

31వ డివిజన్‌లో ...

నక్కలగుట్ట : పేదలందరికీ కడుపునిండా పౌష్టిక ఆహారం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్య మని, ఇది ప్రజా ప్రభుత్వం పేద ప్రజల మేలు కోరే ప్రభుత్వమని 31 డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు అన్నారు. న్యూ శాయంపేటలో పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేసిన సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మానిఫెస్టో లో ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉగాది కానుకగా సన్నబియ్యం పంపిణీ లాంఛనంగా ప్రారంభించారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్స్ మోహన్ రావు, మాడిశెట్టి శివశంకర్, డివిజన్ అధ్యక్షులు సురేందర్, నాయకులు కనుకుంట్ల కృష్ణ, సత్తు రమేష్, రేషన్ బియ్యం పంపిణీ దారులు వెనుకంటి విజయపాల్, రాసమల్ల రాజు రాజు యాదవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మూన్నాళ్ల ముచ్చటగా దేవాదుల ట్రయల్ రన్



నవతెలంగాణ-ధర్మసాగర్

స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ప్రజలకు, రైతులకు దేవాదుల ట్రయల్ రన్ మూడునాళ్ల ముచ్చటగా మారింది. ఆదివారం దేవాదుల ఎత్తిపోతల పైప్ లైన్‌లీకేజీ కావడంతో వృథాగా మీరు పోవడమే కాకుండా పైపులు ఎంత మేరకు పనికి రాకుండా పోయాయని దానికి దేవాదుల అధికారులకు అంతు చిక్కకపోవడం పరిపాటిగా మారింది. లీకేజ్ అయిన ప్రాంతంలో జెసిబిల సహాయంతో మట్టిని తీసినకొద్ది నీరు ఊట మాదిరిగా పైకి రావడంతో పనులకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. ఈ విషయంపై రైతులకు సాగనీరు అందుతుందనే సంతోషంసగంలోనే ఆగిపోవడంతో తీవ్ర నిరాశకు గురవుతున్నారు. ఈ విషయంపై అధికారులు ఈ లీకేజీల పనులు ఎప్పుడు పూర్తవుతాయా అని ఎదురు చూస్తున్నారు. ఏది ఏమైనాప్పటికీ దేవాదుల టెన్నెల్ వర్క్ పూర్తిస్థాయిలో అయిన తర్వాతనే నీటిని విడుదల చేస్తే బాగుండేదని, ఆగ మేఘాల మీద హంగ్ ఆర్భాటాల మీద, ప్రారంభోత్సవాలు చేసిన మూడు రోజులకే ఇలా జరగడం రైతన్నలు, మేధావులు, సంఘసంస్కర్తలు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, గ్రామస్తులు విపక్షాల నాయకులు విమర్శలు చేస్తున్నారు. మంత్రులు ఎప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి కొడితే గలిన పనులు పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తే బాగుంటుందని నియోజకవర్గ ప్రజలు మండల ప్రజలు గుసగుసలాడు కుంటున్నారు.

ఇద్దరు జూనియర్ అసిస్టెంట్లపై చర్యలు

- మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-పరకాల

పరకాల మున్సిపల్ కార్యాలయంలో ఓ మాజీ కౌన్సిలర్ రికార్డు రూములోకి చొరబడిన విషయంలో మున్సిపల్ కార్యాలయం సంబంధించిన ఇద్దరు జూనియర్ అసిస్టెంట్ ల పై శాఖ పరమైన చర్యలు తీసుకుంటూ మున్సిపల్ ఆర్డి కి సరెండర్ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. రికార్డు రూములోకి మాజీ కౌన్సిలర్ చేరబడిన విషయంలో పరకాల మున్సిపల్ ఏఈ రంజిత్, వార్డు ఆఫీసర్ రమాదేవిలను విచారణ కమిటీగా నియమించారు. విచారణ కమిటీ నివేదికను మున్సిపల్ ఆర్థిక పంపి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు.

పోలీసు కేసు నమోదు చేయాలి: డి.తిరుపతి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



మున్సిపల్ అధికారుల అనుమతి లేకుండా రికార్డు రూమ్ లోకి చొరబడిన మాజీ కౌన్సిలర్ ఆర్ పి జయంత్ లాల్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దొగ్గెల తిరుపతి డిమాండ్ చేశారు. సుమారు గంటన్నరకు పైగా రికార్డు రూములో ఒక మాజీ కౌన్సిలర్ గడిపారంటే విలువైన డాక్యుమెంట్స్ మాయం చేశారనే అనుమానాలు వ్యక్తం అవుతున్నట్లు తెలిపారు. కాబట్టి జయంతిలాల్ వ్యవహారంపై సమగ్రవిచారణ జరపాలన్నారు. అతనిపై కేసు నమోదు చేసి చర్యలు చేపట్టినట్లయితే డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

బాలల గ్రంథాలయానికి పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా బుధవారం నాడు పబ్లిక్‌గార్డెన్‌లోని బాలల గ్రంథాలయానికి ఉపాధ్యాయురాలు వెలిదండి సుమలత విలువైన పుస్తకాలను అందజేశారు. పిల్లల్లో పఠనాశక్తి శక్తిని కలిగించడం వారితోపాటు పెద్దల్ని కూడా బాలసాహిత్యం వైపు ఆకర్షించడం అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం లక్ష్యం. 1967 నుంచి ఏటా ఏప్రిల్ 2న అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం జరుపుతున్నారు. బాలలకు ఉపయోగపడే పుస్తకాలను బుధవారం బాలల గ్రంథాలయం లైబ్రేరియన్ గడ్డం సమ్మయ్యకు సుమలత అందజేశారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదాసి సురేష్, ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ చుంచు రాజేందర్, ప్రముక న్యాయవాది కలకోటి మహేందర్, సామాజిక కార్యకర్త గొడిశాల హరినాథ్, జిల్లా కార్యదర్శి చుంచు నరేష్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: జయరాం రెడ్డి

నవతెలంగాణ-మంగపేట



పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పార్టీ మండల శాఖ అధ్యక్షుడు మైల జయరాం రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఓ సమావేశంలో మండలంలోని రాజుపేట, నరసింహసాగర్‌చ, శనిగకుంట, తిమ్మంపేట, భిక్షంపేట, కోమటిపల్లి మంగపేట, కమలాపురం గ్రామాలకు చెందిన లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అనంతరం జయరాం రెడ్డి మాట్లాడుతూ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు ఈ చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసినట్లు వెల్లడించాడు. రాష్ట్రంలో ఏర్పడిన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం దశలవారీగా ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ పేద ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయ్యోరి యానయ్య, చెట్టిపల్లి వెంకటేశ్వర్లు, ముత్తినేని ఆదినారాయణ, మురుకుట్ల నరేందర్, హిదాయాతుల్లా, చాద మల్లయ్య పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సన్నబియ్యం

- జిల్లా రవాణా శాఖ సభ్యుడు సుంకరి రామచంద్రయ్య

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలకు సదా బియ్యం పంపిణీ జరుగుతుందని ఒక్కొక్కరికి ఆరు కిలోల ఉచిత సన్నబియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు, జిల్లా రవాణా శాఖ సభ్యుడు సుంకరి రామచంద్రయ్య అన్నారు. బుధవారం భూపాలపల్లి మండలంలోని కమలాపూర్ గ్రామంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అంబాల శ్రీనివాస్,మాజీ సర్పంచ్ తోట సంతోష్ , సివిల్ సప్లయి అధికారులు, రెవెన్యూ అధికారులు, నాయకులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,యూత్ నాయకులు,గ్రామ ప్రజలు అధిక

పేదలకు కడుపునిండా తిండి పెట్టడమే ప్రభుత్వ ధ్యేయం

- దేశంలోనే సన్నబియ్యం పథకం చారిత్రాత్మకం.
- రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ - ములుగు

ప్రతి నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, రాష్ట్రంలో ఏర్పడ్డ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొకటిగా అమలు చేస్తున్నామని, రానున్న రోజులలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేసి తీరుతామని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు.పేదలకు కడుపునిండా తిండి పెట్టాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 2013 సంవత్సరంలో ఆహార భద్రత చట్టం తెచ్చిన ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.బుధవారం మల్లంపల్లి, ములుగు, వెంకటాపూర్, గోవిందరావు పేట,మండలంలలో జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్, అదనపు కలెక్టర్ మహేందర్ జి లతో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో మంత్రి సీతక్క మాట్లాడుతూ అన్నమో రామచంద్ర అనే కాలం పోయిందని, ధనవంతుడు ఎలాంటి అన్నం తింటున్నాడో పేదవాడు సైతం అదే అన్నం తినాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఆహార భద్రత చట్టం తెచ్చి ప్రతి ఒక్కరికి బియ్యం పంపిణీ చేయాలన్న తరహాలోనే ప్రతి వ్యక్తికి పని కల్పించాలని ఉద్దేశంతో పని కోసం హక్కు చట్టం తెచ్చిందని వివరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సన్న వడ్లు పండించిన రైతులకు 500 రూపాయల బోనస్ అందించడం జరిగిందని, జిల్లాలో ఒక్క రైతుకు కూడా బోనస్ డబ్బులు బాకీ లేమని అన్నారు. ఉచిత సన్న బియ్యం పంపిణి కోసం ప్రభుత్వం కిలోకు రూ.40 వరకు ఖర్చు చేసింది. ఈ పథకాన్ని పేద ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తుందని మంత్రి వెల్లడించారు. సన్న బియ్యాన్ని పక్కదోవ పట్టించేందుకు డీలర్లు ఎవరైనా ప్రయత్నిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని మంత్రి హెచ్చరించారు.

ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ : కలెక్టర్ దివాకర్ టిఎస్.

తెల్ల రేషన్ కార్డు కలిగిన పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడమే కాకుండా గురుకుల పాఠశాలలో, ప్రభుత్వ పాఠశాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకానికి సైతం సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్. అన్నారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలలో పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ గతంలో దొడ్డు బియ్యం పంపిణీ చేయడం వలన ప్రజలు తిండి తినలేకపోయారని, నేడు రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేయడం



అర్షించదగ్గ విషయమని అన్నారు.ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న సన్న బియ్యాన్ని ప్రతి ఒక్కరు వాడకం చేసుకోవాలని, వాటిని అమ్ముకోకుండా చూసుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. ధనవంతుడు ఎలాంటి ఆహారం తీసుకుంటున్నారో అలాంటి ఆహారమే పేద ప్రజలకు అందించాలని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నదని, ప్రభుత్వం అందిస్తున్న బియ్యంతో ఆహారం తీసుకొని ప్రతి ఒక్కరు ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, డిసిఎస్ఓ షా ఫైజల్ హుస్సేని, డిసిఎస్ఓ డిఎం రాంపతి, తహసిల్దారులు విజయ భాస్కర్, గిరిబాబు, సృజన కుమార్, ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



మహనీయుల సేవలను మరిచిపోవద్దు

- మంత్రి ధనసరి అనసూయ సీతక్క

నవతెలంగాణ - ములుగు

దేశం కోసం, పేద పీడిత వర్గాల కోసం అహర్నిశలు పోరాటం చేసిన మహనీయుల సేవలను మర్చిపోవద్దని, వారి ఆశయ సాధనను కొనసాగించాలని మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బుధవారం జిల్లా కేంద్రం లోని సంక్షేమ భవనంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమమునకు మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్ లతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ పేద పీడిత అన్ని వర్గాల పేద ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన మహా గొప్ప వ్యక్తి సర్దార్ పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, గౌడ సంఘం సభ్యులు రాజేందర్ గౌడ్, బండి శ్రీనివాస్ గౌడ్, ముంజాల భిక్షపతి గౌడ్, కునూరు అశోక్ , ముసిన పెల్లి కుమార్ గౌడ్,గౌడ కుల సభ్యులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సమయానుగుణంగా పిల్లలకు టీకాలు ఇవ్వాలి

- జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు

నవతెలంగాణ-గోవిందరావుపేట



సమయానుగణంగా పిల్లలకు టీకాలు ఇవ్వాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ గోపాలరావు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ గోపాలరావు సందర్శించి వ్యాక్సిన కోల్డ్ చైన్ పాయింట్ తనిఖీ చేశారు.వ్యాక్సిన్ నిల్వలను, టెంపరేచర్ రిజిస్టర్ ను ,ఐస్ ఫ్యాక్స్ మరియు వ్యాక్సిన్ యొక్క వి.వి.ఎం ను పరిశీలించి, డ్యూలిస్ట్ ప్రకారము వ్యాక్సిన్ ను ఉప కేంద్రాలకు పంపిణీ చేయాలని ఫార్మసిస్ట్ కు తెలిపారు .తరువాత దుంపల్లి గూడెం ఉప కేంద్రంలో జరుగుతున్న వ్యాధి నిరోధక టీకా లా కార్యక్రమాన్ని పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్. చంద్రకాంత్ మరియు సిబ్బందితో సమీక్ష సమావేశాన్ని నిర్వహించి, సిబ్బంది సమయపాలన పాటించాలని వైద్యానికి వచ్చే రోగులను ఆప్యాయతతో పలకరించి ,మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. ఎండ తీవ్రతకు లోను గాకుండా నీడ ప్రాంతాలను ఏర్పాటు చేయాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్యు సిబ్బంది తెలిపాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డా.చంద్రకాంత్ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

- జాకారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి లాల్ పాషా

నవతెలంగాణ- ములుగు



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం పేదలకు వరం లాంటిదని జాకారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండి లాల్ పాష అన్నారు. బుధవారం గ్రామంలోని రేషన్ దుకాణం వద్ద ఆయన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో పేదలకు దుడ్డు రకం బియ్యం ఇవ్వడంతో చాలామంది తినకుండా విక్రయించే వారని దానిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రభుత్వం పేదలకు సన్నబియ్యం ఇచ్చి కడుపునిండా భోజనం పెట్టాలని లక్ష్యంతో ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మూదం వేణు, గండ్రత్ ప్రవీణ్, సిహెచ్ కనకయ్య పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

నవతెలంగాణ-గోవిందరావుపేట



మండలంలోని లక్నవరం పంచాయతీ దుంపలగూడెం రామ్ నగర్ పంచాయతీ ఎల్బీనగర్లో ఇటీవల మృతి చెందిన బొబ్బ రాములమ్మ సనప అశ్వపతి కుటుంబాలను బుధవారం మంత్రి సీతక్క కుమారుడు దనసరి సూర్య పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ, జిల్లా ఐఎన్‌టి యుసి అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చింత క్రాంతి, నాయకులు కట్ల జనార్ధన్ రెడ్డి, సామ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

తాడ్వాయి : మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు గండు బిక్షపతి గౌడ్ తండ్రి గండు చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు దిడ్డి మోహన్ రావు పరామర్శించి 75 కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కో ఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, మాజీ సర్పంచ్ పులి నర్సయ్య గౌడ్, మేడిశెట్టి నర్సిమ్మాయ్య, నాయకులు సయ్యద్ హుస్సేన్ (వహీద్) సింగిల్ విండో డైరెక్టర్ పాలకుర్తి రజిత రవీందర్, దేశోజు కోటయ్య, యూత్ నాయకులు తడక హరీష్, బందెల తిరుపతి లంజపల్లి వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంప్రారంభం

నవతెలంగాణ- ములుగు



అబ్బాపూర్ గ్రామంలో పేదలకు సన్నబియ్యం పథకం అమలులో భాగంగా కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు గుండ బిక్షపతి ల ఆధ్వర్యంలో బుధవారం సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అబ్బాపూర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ నాయకులు, మాజీ సర్పంచులు నల్లెల్ల ఆనందం, కైరి మొగిలి, సీనియర్ నాయకులు ఏరబాటి పాపారావు, ఎస్వీక బిక్షపతి, మోడం మొగిలి, బెజ్జంకి రమేష్, కుమార్, వేముల సాంబయ్య, తప్పట్ల కిషన్, తప్పట్ల రాజేందర్ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయ సాధనకు కృషి చేయాలి



- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-భూపాలపల్లి

బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.బుధవారం ఐడిఓసి కార్యాలయంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గొప్ప స్వాతంత్ర్య సమర యోధుడని అతని సేవలను కొనియాడారు. సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. కుల, మత, జాతి విభేదాలు లేకుండా సమసమాజ నిర్మాణ స్థాపన కోసం పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న అని అన్నారు. సర్వాయి పాపన్న 17వ శతాబ్దంలో బహుజన రాజుగా చరిత్రలో నిలిచారని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గౌడ కులస్తుల సంక్షేమం కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ అని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, బీసీ సంక్షేమ అధికారి శైలజ, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సర్దార్ పాపన్న ఆశయాలను కొనసాగించాలి

బీఎస్పీ జిల్లా అధ్యక్షులు పొన్నం బిక్షపతి

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగించాలని బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు పొన్నం బిక్షపతి పిలుపునిచ్చారు. బుధవారం సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

బహుజన రాజ్యాన్ని 350 సంవత్సరాల క్రితమే స్థాపించి అణగారిన వర్గాలకు రాజ్యాధికార కాంక్ష భావితరాలకు తెలియజేసిన బహుజన మహా నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ మెంబర్ సంగీ రవి , జిల్లా ఇంచార్జ్ వేల్పుగొండ మహేందర్,జిల్లా ఉపాధ్యక్షులు మేకల ఓంకార్, జిల్లా ప్రధాన కార్యదర్శి బొడ్డు రాజ్ కుమార్, మండల అధ్యక్షులు బుర్రి కుమారస్వామి, ఉపాధ్యక్షులు రేణికుంట్ల సునీల్, టేకుమట్ల మండల అధ్యక్షులు సంగి రవి వర్మ, చిట్యాల మండల నాయకులు దేవేందర్, ఘనపూర్ మండల నాయకులు ~జ కొమురయ్య పాల్గొన్నారు.

హెచ్‌సీయూ భూములు అమ్మే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు,కుమ్మరి సాగర్,నారా దిలీప్

నవతెలంగాణ - ములుగు

ప్రభుత్వం హెచ్సియు భూములను అమ్మే నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, ఉస్మానియా యూనివర్సిటీలో ఎటువంటి నిరసనలు, ధర్నాలు, నిర్వహించకూడదనిఇచ్చిన అప్రజాస్వామిక సర్క్యులర్ ని వెనక్కి తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా కౌన్సిల్ డిమాండ్ చేసింది.ములుగు జిల్లా కేంద్రము లో బుదవారం రిటైర్డ్ ఉద్యోగులు భవనం లో ఎఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం బుదవారం నిర్వహించారు. ఈ సంధ్బంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు,కుమ్మరి సాగర్,నారా దిలీప్ మాట్లాడుతూ హెచ్సియు కు సంబంధించిన 400 ఎకరాల భూమి విక్రయంపై విద్యార్థులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేస్తుండగా నిరసనను అణిచివేయడానికి పోలీసులను ప్రయోగించడం తీవ్ర ఆందోళన కలిగించే పరిణామమని పేర్కొన్నారు.

ప్రభుత్వ తీరును తీవ్రంగా ఖండించిన నేతలు, ప్రజాస్వామ్యంలో నిరసన తెలియజేయడం పౌరుల హక్కని స్పష్టం చేశారు. తక్షణమే 400 ఎకరాల భూమి విక్రయాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ, లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఐక్య విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉధృత ఆందోళనలకు సిద్ధంగా ఉన్నట్లు హెచ్చరించా రు.ఈ సమావేశంలో నాయకులు అనుముల రాజ్ కుమార్,నవీన్,చరణ్, కిషోర్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల భూములను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వేలం వేయడాన్ని డివైఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ గా తీవ్రంగా ఖండిస్తున్నమని భారత ప్రజాతంత్ర విభజన సమాఖ్య (డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ అన్నారు.స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో బుదవారం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు.



ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా జిల్లా కార్యదర్శి రత్నం ప్రవీణ్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన పేరుతో యూనివర్సిటీల భూములను,అడవిని ధ్వంసం చేస్తూ భూముల వేలం వేస్తుందని దానిని ఆపాలని నిరసన వ్యక్తం చేస్తున్న ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సీపీఐ(ఎం) నాయకుల పై పోలీసుల దాడులు దౌర్జన్యాన్ని అరెస్టులను, ఆపాలని అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఆదాయం సమకూర్చుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం యోచిస్తోందన్నారు భూముల వేలాన్ని వ్యతిరేకిస్తున్న విద్యార్థుల పైన ప్రజాస్వామ్య వాదుల పైన పోలీస్ లతో నియంతలాగా దౌర్జన్యాలు దాడులు చేస్తున్నారని హెచ్ సి యు భూముల అంశంపై అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని, యూనివర్సిటీ విద్యార్థి, అధ్యాపక సంఘాలతో చర్చ జరపాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు సంజీవ గణేష్ వీరబాబు కృష్ణబాబు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- ఎంపీడీవో బద్రు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని నిరుద్యోగ యువత రాజీవ్ యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకొని సద్వినియోగం పరచుకోవాలని ఎంపీడీవో బద్రు అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాజీవ్ యువ వికాసం పథకంపై నిరుద్యోగ యువత యువజన సంఘాలు గ్రామ పెద్దలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తు గడువు తేదీని ఈనెల 14 వరకు ప్రభుత్వం పొడిగించినట్లు వెల్లడించారు. గతంలో ఎస్సీ కార్పొరేషన్ బీసీ కార్పొరేషన్ ద్వారా రుణ పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారికి ప్రస్తుతం ఆన్లైన్లో రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తులు కావడంలేదని తమ దృష్టికి వచ్చిందని అలాంటివారు ఎవరైనా ఉంటే నేరుగా ఎంపీడీవో కార్యాలయానికి వచ్చి ఈనెల 14 తేదీ లోపు దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలి పారు. వివిధ రకాల సబ్సిడీ రుణాలు పొందటం కొరకు ఇప్పటికే రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకున్న దరఖా స్తుదా రులు అలాగే ఈ నెల 14వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునేవారు తాము దరఖాస్తు చేసుకున్న పత్రాలను ఎంపీడీవో కార్యాలయంలో అందజే యాలని ఎంపీడీవో తెలిపా రు. ఈ కార్యక్రమంలో



ఎంపీ ఓ ఎం మమత పంచాయతీ కార్యదర్శులు పలు గ్రామాల యువజన సంఘాల నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

బీజేపీ మండల అధ్యక్షుడిపై ఫోక్సో కేసు నమోదు

నవతెలంగాణ-వెంకటాపురం

చతిస్గడ్ రాష్ట్రం నుంచి వెంకటాపురం మండలం కూలి పనుల కోసం వచ్చిన ఓ మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో బిజెపి మండల అధ్యక్షుడు ఆర్.శేఖర్‌పై బుధవారం ఫోక్సో, ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసును నమోదు చేశారు. ఎస్సై కొప్పుల తిరుపతిరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెద్దగూడెం గ్రామానికి చెందిన ఆర్ శేఖర్ నిన్ను మీ పాక వద్దకు తీసుకువెళ్తానని నమ్మ నమ్మబలికి తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకున్నట్లు పేర్కొన్నాడు. తన పాక వద్దకు వెళ్లే రహదారి కాకుండా వేరే రహదారిపై తను తీసుకువెళుతుండడం, తన పట్ల అతను అసభ్యకరంగా ప్రవర్తించడం ప్రవర్తించడం గమనించిన అ మైనర్ బాలిక అతని ద్విచక్ర వాహనం పై నుండి కిందకు దూకినట్లు ఎస్సై తెలిపాడు. బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు ఆర్. రాజశేఖర్ పై ఫోక్సో, ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తిరుపతిరావు వివరించాడు.



అటవీ సంపదను కాపాడడం అందరి బాధ్యత

- మంత్రి ధనసరి అనసూయ సీతక్క
- గుత్తి కోయిలకు బియ్యం నిత్యవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ -తాడ్వాయి

అటవీ సంపదలను కాపాడడం, మన అందరి బాధ్యత అని మంత్రి సీతక్క అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ కళ్యాణ మండపం లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, ఎస్పీ శబరిస్ లతో కలిసి ఆదివాసి గుత్తి కోయ గిరిజనులతో ఆత్మీయ సమ్మేళనం- ములుగు పోలీస్ ఆధ్వర్యంలో రేషన్ పంపిణీ, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. గుత్తి కోయ గూడేంల ప్రజలు అంగన్వాడీ సెంటర్లు ఏర్పాటు, కరెంట్ సమస్య, వాటర్ సమస్య, రేషన్ కార్డ్స్, ఆధార్ కార్డు, కులం సర్టిఫికెట్ మంజూరు చేయాలని గుత్తి కోయ గిరిజనులు మంత్రికి విన్నవించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ త్రాగు నీటి సమస్య రాకుండా వాటర్ మీకు ట్యాంకర్ లతో గ్రామాలకు పంపిస్తానని, త్వరలో బోర్లు వేయిస్తానని, అడవులను నరకకుండా కాపాడాలని సూచించారు. అనంతరం మంత్రి సీతక్క, గుత్తి కోయ గిరిజన కుటుంబాలకు రేషన్, నిత్యవసర సరులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి శివం ఉపాధ్యాయ,ఎఫ్ డిఓ, డిఎస్‌పిఎస్ రవీందర్, పసర సీఐ వంగ శంకర్, పస్రా సిఐ గద్ద రవీందర్, జిల్లాలోని మిగతా సీఐలు, ఎస్సై లు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్, మండల ప్రత్యేక అధికారి రాంపతి, తాసిల్దార్ సురేష్ బాబు, ఎంపీడీవో సుమన వాణి తదితరులు పాల్గొన్నారు.



రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచడమే లక్ష్యం

జైబాపు, జైభీమ్, జైసంవిధాన్ పాదయాత్రలో

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-గణపురం

రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జైబాపు, జైభీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపు ఇచ్చినట్లు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. బుధవారం మండలం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావుతో పాటు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి. ఇతర కాంగ్రెస్ ముఖ్య నేతలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబెద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. గాంధీ అంబెద్కర్ ఆశయాలను సిద్ధాంతాలను దేశంలో అమలు చేయాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ అనందంగా గడపాలి : ఎస్పీ

నవతెలంగాణ-భూపాలపల్లి



ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ పదవి విరమణ తప్పనిసరని, పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. బుధవారం సుదీర్ఘకాలం పోలీసు శాఖకు సేవలందించి పదవీ విరమణ పొందుతున్న ఎస్సై పోరిక లాల్ సింగ్ ను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ పూలమాల శాలువాతో సత్కరించి బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ...ఎలాంటి రీమార్కులు లేకుండా సర్వీసును పూర్తి చేసి పదవీ విరమణ పొందడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బోనాల కిషన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు నగేష్, రత్నం పోలీస్ అధికారుల సంఘం నేత యాది రెడ్డి, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ నేటి తరానికి ఆదర్శం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ నేటి తరానికి ఆదర్శమని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లోని ప్రధాన సమావేశ మందిరంలో వెనుకబడిన తరగతుల శాఖ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాషాషేక్, అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ తో కలిసి ఆయన ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి హాజరయ్యి, జ్యోతి ప్రజ్వలన గావించి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి వారందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం మాట్లాడుతూ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసి తనకంటూ ఒక సైన్యాన్ని ఏర్పాటు చేసుకొని పోరాడిన యోధుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని పేర్కొన్నారు. ఎక్కడైనా అన్యాయం జరిగితే గొంతెత్తి మాట్లాడాలని, పెత్తనం చెలాయించే వ్యవస్థను ప్రశ్నించాలనే గొప్ప సందేశాన్ని మానవాళికి అందించారన్నారు. సర్దార్ సర్వాయి పాపన్న చేసిన పోరాటం పటిమ మరువలేనిదని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జనగామ జిల్లాకు చెందిన వారు కావడం ఎంతో గర్వకారణమన్నారు. ఆయన జిల్లాలోని రఘునాథపల్లి మండలం, ఖిలాషాపూర్ గ్రామంలో జన్మించారన్నారు. బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పద్మ శ్రీ అవార్డు గ్రహీత సమ్మయ్య, బీసీ సంక్షేమ అధికారి రవీందర్, ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, వివిధ శాఖల జిల్లా అధికారులు, బీసీ సంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురం : తెలంగాణ తొలి రాజు బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు, మొగులాయి దౌర్జన్యాలను ఎదిరించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండల సర్దార్ సర్వాయి పాపన్న ఉత్సవ కమిటీ అధ్యక్షులు దుసరి గణపతి గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఆయన వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి ఆ మహనీయుడికి ఘననివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమం లో మండల గౌడ సంగం నాయకులు అనిల్, సదానందం, బాలరాజు, అశోక్, ఉపేందర్, సిద్దులు ,ఆంజనేయులు, జంపయ్య , కాంత్రి ,సోమనర్సయ్య , రాములు , మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బహుజన యుద్ధవీరుడు సర్వాయి పాపన్న : ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



పాలకుర్తి : బహుజన యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని, సర్వాయి పాపన్న గౌడ్ పోరాట పటిమలు యువతకు ఆదర్శమని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయంలో పాపన్న గౌడ్ చిత్రపటానికి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. గౌడ కులాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద గౌడ సంఘం నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మాట్లాడుతూ బహుజన కులాలను ఐక్యం చేయడంలో సర్దార్ సర్వాయిపాపన్న ఆదర్శమన్నారు. ప్రజల హక్కుల కోసం పోరాడిన గొప్ప నాయకుడిగా చరిత్రలో పాపన్నకు ప్రత్యేక గుర్తింపు ఉందని తెలిపారు. పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై పెట్టేలా సీఎం దృష్టికి తీసుకు వెళతానన్నారు. గీతా కార్మికుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల మండల కాంగ్రెస్ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి గౌడ్, ధరావత్ సురేష్ నాయక్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధారావత్ రాజేష్ నాయక్, మోకు దెబ్బ రాష్ట్ర నాయకులు మూల వెంకటేశ్వర్లు గౌడ్, మొలుగూరి యాకయ్యగౌడ్, బొమ్మగాని భాస్కర్‌గౌడ్, నలమాస రమేష్ గౌడ్, కమ్మగాని నాగన్న గౌడ్, జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, నాయకులు బైకానీ ఐలేష్ యాదవ్, వాసూరి రవి, సంగి వెంకన్న లతోపాటు తదితరులు పాల్గొన్నారు.

కొడకండ్ల : సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి వేడుకలను పురస్కరించుకొని గౌడ సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కాటమయమ్మ గుడి చౌరస్తా వద్ద ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌడ కమిటీ అధ్యక్షుడు శ్రీశైలం గౌడ్ తో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఆదుకునేది అత్యవసర వైద్య నిపుణులే



నవతెలంగాణ-జనగామ

ఆపదలో నేనున్నానంటూ 108 అంబులెన్స్ అత్యవసర వైద్య నిపుణుల ఆదుకుంటారని జన గామ జిల్లా 108 మేనేజర్ మండ శ్రీనివాస్ అన్నారు. 108 ఎమ ర్జెన్సీ మెడికల్ వైద్య టెక్నీషియన్స్ దినోత్సవం బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఘ నంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జనగాం జి ల్లా 108 మేనేజర్ మండ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉద్యోగుతో కలిసి కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమర్జెన్సీ సమ యంలో ప్రజలకు సేవ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో 108 ఉద్యోగులు బిల్లా రాజు, శాగ రాంబాబు, మామిడి రాకేష్, కల్యాణి, మల్లేష్, రాజు, రవి, కష్ణ, గోపి, రాజేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

సన్నబియ్యం పేదలకు ఒకవరం



నవతెలంగాణ-కొడకండ్ల

సన్నబియ్యం పథకం పేదలకు ఒక వరం లాంటివి అని సన్న బియ్యం పంపిణీ తో ప్రజల్లో ఆనందోత్సవాలు వెల్లువి రుస్తున్నాయని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధారావత్ సురేష్ నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మక్క పెళ్లి రామన్నగూడెం పెద్ద బాయి తండా గిన్ని తండా మైనం జరుగుతుందా నర్సింగాపురం రంగాపురంతో పాటు మండల కేంద్రంలోని వివిధ రేషన్ షాపులలో ప్రజా పంపిణీ ద్వారా అం దిస్తున్న సన్న బియ్యం పథకాన్ని వారు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశానుసారం సన్న బి య్యం కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిం దన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల స్థాయి కాంగ్రెస్ నాయకులు, పలు గ్రామాల అధ్యక్షులతో పాటు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఫ్లెక్సీలు తొలగించడం అప్రజాస్వామ్యం

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని నెల్లుట్లలో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటుచేసిన రంజాన్, ఉగాది, గుడ్ ఫ్రైడే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఏర్పాటుచేసిన ఫ్లెక్సీలు ఎమ్మెల్యే గ్రామానికి వస్తున్నారన్న కారణంగా తొలగించడం సరికాదని సుధీర్ రెడ్డి, నల్ల మైసయ్య, వంగ సతీష్, నల్లస్వామి, లింగమూర్తి, జగ్గం అశోక్, రామచందర్, ఎదునూరి నరేష్, మైనార్టీ నాయకులు ఆజాం, రియాజ్, అక్బర్, ఇమ్రాన్, నల్ల కుమార్, శేఖర్, తుడిగొండ రాజు, సిద్దులు, గణేష్, లక్ష్మణ్, సురేష్‌లు అన్నారు.

మావోయిస్టు రేణుకకు రెడ్‌ఫ్లాగ్ నేతల ఘన నివాళి



నవతెలంగాణ-దేవరుప్పుల

కడివెండి గ్రామంకు చేరుకున్న మావోయిస్టు రేణుక పార్థివ దేహాన్నికి రెడ్ ఫ్లాగ్ నాయకులు బుధవారం ఘనంగా నివాళులర్పించారు. వేలాదిమంది అభిమానులతో అంతిమ యాత్రసాగింది. జోహార్లతో నినాదాలు మార్మోగాయి. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి దొంతి రాజేష్‌కన్నా మాట్లాడుతూ అమె నమ్ముకున్న ఎర్రజెండాని కడవరకు తీసుకుపోతామని, మార్క్సిజం, లెనిన్‌ఇజం, మావో ఆలోచన విధానం వర్ధిల్లాలని సమ సమాజ స్థాపనకు పోరాటం చేస్తామన్నారు. ఉరికొయ్యలు, చెరసాలలో విప్లవాలను ఆపలేవన్నారు. అరచేతిని అడ్డుపెట్టి విప్లవాలని ఆపలేరని ఎన్ని ఎన్కౌంటర్లు చేసినా మళ్లీ విప్లవ బీజాల మొలకెత్తుతాయని, విప్లవానికి సావు లేదని నినదించారు.

ఈ అంతిమయాత్రలో రెడ్ ఫ్లాగ్ రాష్ట్ర నాయకులు మాన్యపు బుజేందర్, మహమ్మద్ ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమం



నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

రాష్ట్రంలోని అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ దేశంలోనే ప్రథమమని ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరి పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి ఆయన రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పంపిణీ పథకంపై విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా మొదటిసారిగా రాష్ట్రంలోని రేషన్ లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలి ఈ నెల 30 (ఉగాది రోజున) ప్రారంభించారని గుర్తుచేశారు. రాష్ట్రంలో మొత్తం 90 లక్షల రేషన్ కార్డుదారులు ఉన్నారని, వాటి ద్వారా 2 కోట్ల 81 లక్షల 50 వేల మంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే లక్ష్యంగా, ప్రతి నిరుపేదకు కడుపునిండా నాణ్యమైన సన్న బియ్యం బువ్వను అందించాలనే సంకల్పంతో ఈ పథకాన్ని అమలు చేస్తోందని వివరించారు. అలాగే ఈ పథకం పక్కదారి పట్టకుండా, ఎటువంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రతి ఒక్క లబ్ధిదారులు ఈ సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని (335) రేషన్ దుకాణాల ద్వారా (1,61,264) అన్ని రేషన్ కార్డుల లబ్ధిదారులకు (3,151) మెట్రిక్ టన్నుల సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఎక్కడా కూడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. అంతకుముందు ఘనపూర్ (స్టేషన్), జాఫర్గడ్, చిల్పూర్, రఘునాథపల్లి మండలాల వారీగా పలువురు లబ్ధిదారులకు ఈ సందర్భంగా సన్న బియ్యాన్ని లిజిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి ఘనపూర్ (స్టేషన్) శాసనసభ్యులు కడియం శ్రీహరిలి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు గోపీరాం, వెంకన్న, ఇంచార్జి డీసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, డీఎం సీఎస్ హతీరాం, తహసీల్దార్లు వెంకటేశ్వర్లు, సరస్వతి, శంకరయ్య, ఇతర సంబంధిత అధికారులు, లబ్ధిదారులు, రేషన్ డీలర్లు, సిబ్బంది, పాత్రికేయులు, తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయం : ఎమ్మెల్యే శ్రీహరి



నవతెలంగాణ-లింగాలఘణపురం

- దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదు
- ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సీఎం రేవంత్‌రెడ్డిని మర్చిపోవద్దు
- మీ అందరి ఆదరణ, ఆశీస్సులు రాష్ట్ర ప్రభుత్వంపై ఉండాలి

తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ పథకం నిరుపేదల ఆత్మగౌరవ పథకంగా చరిత్రలో నిలిచిపోతుందని, దేశంలోని ఏ రాష్ట్రంలో కూడా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదని, ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, సన్న బియ్యం పంపిణీ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి మరచిపోవద్దని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. బుధవారం మండలంలోని నాగారం, నెల్లుట్ల, లింగాల ఘనపూర్ గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రేషన్ కార్డదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై రేషన్‌కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల ఆకలి తీర్చేందుకు దేశంలోనే మొట్ట మొదటిసారిగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పేరు చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతుందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావు లేకుండా, సజావుగా సన్న బియ్యం పంపిణీ జరిగే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని అధికారులకు సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు జనగామ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శివకుమార్, మాజీ జడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి, డైరెక్టర్ మోహన్, శ్రీలతరెడ్డి, జీడికల్ దేవస్థానం చైర్మన్ మూర్తి, డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, లక్ష్మీ నర్సింహులు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, పోరెడ్డి మల్లారెడ్డి, గణపతి, నాగేందర్, ఉప్పలయ్య , సంపత్, అనిల్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు నర్సింగ రమేష్, ఎంపిటిసిలు భిక్షపతి, మల్లేశం, ఆర్డీవో, తహసీల్దార్, పౌర సరఫరాల శాఖ అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనగామకు సర్దార్ సర్వాయి పాపన్న నామకరణం చేయాలి

సర్వాయి పాపన్న వర్ధంతి సభలో కేజీకెఎస్

నవతెలంగాణ-జనగామ

ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న నామకరణ చేయాలి అని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు కుర్ర ఉప్పలయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బాల్నే వెంకట మల్లయ్య , గోప వ్యవస్థాపక అధ్యక్షుడు కన్న పరశురాములు డిమాండ్ చేశారు. సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా కేజీ కేఎస్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక ఆర్టీసీ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న 374 సంవత్సరాల క్రితమే ఉమ్మడి వరంగల్ జిల్లా జనగామ తాలూకా కిలషాపూర్ గ్రామంలో గౌడ కులంలో పుట్టిన సర్దార్ సర్వాయి పాపన్న తల్లి కోరిక మేరకు కల్లుగీత వత్తి చేసుకుంటూ కిలషాపురంలో ప్రారంభమైన స్వయంపాలన ఉద్యమం గోల్కొండ కోటను చుట్టుముట్టించింది అని తెలిపారు. పాపన్న స్ఫూర్తితో మన హక్కులు సాధించు కుందామన్నారు. ప్రభుత్వం ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని అన్నారు. పెండింగులో ఉన్న ఎక్స్‌గ్రేషియా డబ్బులు విడుదల చేయాలని, ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు, శాశ్వత వికలాంగులకు రూ.10లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా నెల రోజుల లోపు ఇవ్వాలి ఆయన డిమాండ్ చేశారు. మెడికల్ బోర్డు విదానం తొలగించాలి అన్నారు.



ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం నాయకులు మార్క ఉపేందర్, బండపల్లి శంకరయ్య, బైరగోని వెంకటయ్య, సోషల్ మీడియా కన్వీనర్ మిట్ట భిక్షపతి ,యాదగిరి ,తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ద్వారా పేదలకు మరింత లబ్ధి

జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్



నవతెలంగాణ-జనగామ

సన్న బియ్యం పంపిణీ ద్వా రా పేదలకు మరింత లబ్ధి చేకూ రుతుందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు. బుధ వారం జనగామ మండలంలోని అడవికేశ్వాపూర్ గ్రామ పంచాయ తీ పరిధిలో గల రేషన్ దుకాణం (షాప్ నంబర్ 1), జిల్లా కేంద్రంలోని గుం డ్లగడ్డలో గల రేషన్ దుకాణాలలో (షాప్ నంబర్ 9) ఏర్పాటు చేసిన సన్న బి య్యం పంపిణీ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలె క్టర్ మాట్లాడుతూ రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి నిరుపేదకు లాభం చేకూర్చే విధంగా సన్నబియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ప్రభుత్వం పంపిణీ చేసే ఫోర్టిఫైడ్ రేషన్ బియ్యంలో అత్యధిక విలువ గల పోషకాలు, విటమిన్లు కలిగి ఉంటాయని తెలిపారు. రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున ప్రభుత్వం ఉచితంగా అందజేస్తుందన్నారు. ఈ సన్న బియ్యాన్ని ప్రజలంతా వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, తహసీల్దార్ హుస్సేన్, ఇంచార్జి డీసీఎస్ఓ ఇర్ఫాన్ అహ్మద్ ఖాన్, రేషన్ డీలర్లు ఎల్లయ్య, అబ్బాస్, డీటీ సీఎస్ శ్రీనివాస్, రేషన్ డీలర్ అసోసియేషన్ సభ్యులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎస్‌సీ పరీక్షా కేంద్రాలు పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-జనగామ

జిల్లాలో పదవ తరగతి పరీక్షల సరళిని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ బుధవారం జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ వద్ద గల సెయింట్ పాల్స్ పాఠశాలను సందర్శించి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరాన్ని పరిశీలించి, వేసవి దష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులను సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ లను సంబంధిత వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్ తో లోపలికి ఎవ్వరినీ అనుమతించవద్దని పేర్కొన్నారు. అదే విధంగా ఎలాంటి లోటు పాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా నిర్వహించాలన్నారు. ప్రహరీ గోడ సరిగా లేని చోట భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనంతరం బుధవారం నిర్వహించిన సాంఘీకం పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 6238 మంది విద్యార్థులకు గాను 6234 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరైనట్లు వెల్లడించారు. 99.94 శాతం విద్యార్థులు పరీక్షకు హాజరైనట్లు తెలిపారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

చేనేత కుటుంబాలకు అండగా ప్రభుత్వం

నవతెలంగాణ-బచ్చన్నపేట

గతంలో చేనేత కుటుంబాలను పట్టించుకోని ప్రభుత్వం ఈసారి నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం చేనేత కుటుంబాలకు అండగా నిలుస్తుందని రాష్ట్ర అధ్యక్షులు కమ్మర్తపు మురళి అన్నారు. బుధవారం ఆయన మండలం కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే చేనేతకు రుణమాఫీ, 57 ఏళ్లుపైపడ్డ వారికి కూడా బిమా సౌకర్యం కల్పించిందని అన్నారు. రాబోయే రోజుల్లో సీఎం దృష్టికి పలు అంశాలను తీసుకెళ్లి చేనేతలకు అందాల్సిన పథకాలను ప్రభుత్వ దష్టికి తీసుకెళ్లి అందించే విధంగా కషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి గుర్రపు బాలరాజు, మచ్చ, నరేందర్, మంగళపల్లి కృష్ణమూర్తి పాల్గొన్నారు.



భూముల వేలాన్ని ఆపకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం : సీపీఐ(ఎం)









నవతెలంగాణ-జనగామ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని యూనివర్సి టీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థి నేతలపై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సిపిఎం రఘునాథ్ పల్లి మండల కార్యదర్శి గంగాపురం మహేందర్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లాలోని రఘునాథపల్లి మండల కేంద్రం స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటని వెనక్కి తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన చేస్తున్న యూనివర్సిటీ విద్యార్థులను భయభ్రాంతులకు గురిచేస్తూ పోలీసులు లాఠీచార్జి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. సెంట్రల్ యూనివర్సిటీ భూములను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పుడిప్పుడే ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, సామాజిక తరగతుల నుండి పేద మధ్యతరగతి విద్యార్థులు యూనివర్సిటీలో విద్యను అభ్యసించేందుకు వెళుతున్న క్రమంలో విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసేందుకు ప్రైవేటు యూనివర్సిటీలను ప్రోత్సహించే కుట్రలో భాగంగా ఈ చర్యలకు పాల్పడుతుందన్నారు. ఈ ప్రభుత్వ విధానాన్ని ప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని అన లోచిత నిర్ణయం వెనక్కి తీసుకొని యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు, జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశా రు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు కడారి ఐలయ్య పొదల లవ కుమార్ రఘునాథపల్లి శాఖ కార్యదర్శి అంబాల మహేందర్ కడారి యాదగిరి జలగం శీను కడారి నరేష్ ఎం వీరస్వామి ఎం నరసయ్య ఎండి కాజా దుస్సరాజు ఎండి సలీం పి సీను కడారి పరుశరాములు టి రాజ్ కుమార్ టి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

జఫర్‌గడ్ : హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ పరిధిలోని 400 ఎకరాల యూనివర్సిటీ భూములను వేలాన్ని ఆపకపోతే ఉద్యమం ఉదతం చేస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో అక్రమ అరెస్టులు, యూనివర్సిటీ భూములను వేలాన్ని ఆపాలని నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రాపర్తి సోమయ్య మాట్లాడుతూ పోలీసులు అరెస్టు చేసిన విద్యార్థులను, వామపక్ష నాయకులను, ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ప్రపంచంలోనే గుర్తింపు కలిగిన యూనివర్సిటీ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూముల విక్రయాలను వెంటనే ఆపివేయాలని హెచ్చరించారు. ప్రభుత్వ యూనివర్సిటీ వేలాన్ని ఆపాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న నాయకులను అరెస్టు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి.షబానా, గుండెబోయిన రాజు , కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, నల్ల తీగల శ్రీను, ఎస్.కె ఇక్బాల్, నక్క యాకయ్య రాపర్తి రజిత, శోభ, భారతమ్మ, రజిత, వేల్పుల పెద్దరాములు, ఎర్ర రవి, చిరంజీవి ,శంషాద్దీన్, నక్క బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

బచ్చన్నపేట : హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయ భూముల వేలంపాటను ఆపాలని ప్రశ్నించిన విద్యార్థుల, సిపిఎం నాయకులపై విద్యార్థి సంఘం నాయకులపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు విజేందర్ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. సిపిఎం నాయకులు, విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ సిపిఎం రాష్ట్ర కమిటీ పిలు పు మేరకు బుధవారం బచ్చన్నపేట చౌరస్తా లో లకార్డులతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మిన్నలాపురం ఎల్లయ్య భైరగోని బలరాములు తాడెం రాములు గోలకొండ ఈదమ్మ రామగళ్ళఅశోక్ కడకంచి బాలరాజు మురళి పొన్నాల రాజవ్వ మానేపల్లి భూమయ్య ఎర్ర కనకయ్య సిద్ధ రాములు గడ్డల ఎల్లవ్వ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్ : సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆపాలని యూనివర్సిటీలో పోలీసు నిర్బంధాన్ని నిలిపివేయాలని అక్రమంగా విద్యార్థి నేతల పై పెట్టిన కేసులు ఎత్తివేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్య డిమాండ్ చేశారు. బుధవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో రాజీవ్ చౌరస్తాలో సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాట వెనక్కి తీసుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ 400 ఎకరాల భూమిని ప్రజాస్వామికంగా రాష్ట్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టడం సమంజసం కాదన్నారు. ప్రభుత్వ తీసుకున్న నిర్ణయాన్నిప్రతి ఒక్కరు వ్యతిరేకించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం యూనివర్సిటీ భూములను అమ్మాలని అనాలోచిత నిర్ణయం వెనక్కి తీసుకొని, యూనివర్సిటీ భూముల్లో ఉన్న బుల్డోజర్లు, జెసిబిలను బయటికి పంపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదార్, బెల్లి సంపత్, గ్రామ నాయకులు పనికర రాజు, నక్క రమేష్, కొనుకటి బుచ్చయ్య, సిఐటియు నాయకులు ఏనుగతల వెంకన్న, తోట రాజు, పెండ్లి భాస్కర్, రాచర్ల రాజు, ఏ. నాగరాజు, జి.కరీం, ఏ. సందీప్, ఎండి. మైబు, ఎండి. అబ్బాస్, ఏ. కుమార్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వో రవిరాథోడ్‌కు సన్మానం

నవతెలంగాణ-మహబూబాబాద్



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా డాక్టర్ రవి రాథోడ్ పదవీ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా జిల్లా టీఎన్‌జీవో ప్రెసిడెంట్ వడ్డేబోయిన శ్రీను, వాసుల ఆధ్వర్యంలో టీఎన్జీవో నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. శాలువా కప్పి పూల బొకే అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్ర టీఎన్‌జీవో ఎగ్జిక్యూటివ్ మెంబర్ పమ్మి నాగ బ్రహ్మాచారి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఫోరం సెక్రటరీ మంగమ్మ, వివిధ నాయకులందరూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ని దుశ్శాలువాలతో సత్కరించి పూల బొకేలు అందించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

ఫలించిన జర్నలిస్టుల కృషి

- బయ్యారంలో సూపర్ లగ్జరీ స్టాప్ మంజూరీ

నవతెలంగాణ-బయ్యారం:



గోదావరి ఖని నుంచి భద్రాచలం వెళ్లే సూపర్ లగ్జరీ బస్సును బయ్యారంలో ఆపాలని రాష్ట్ర రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఇటీవల బయ్యారంకు చెందిన స్టేట్ బ్యూరో జర్నలిస్ట్‌లు చిక్కుల శ్రీనివాస్, గొట్టిముక్కల చంద్ర శేఖర్‌లు కలిసి వినతి పత్రం అందజేశారు. దీని ఫలితంగా సూపర్ లగ్జరీ బస్ ఆపాలని ఆర్టీసీ ఎండీ.సజ్జనార్ ఐపీఎస్‌కు మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశాలు ఇవ్వడంతో సూపర్ లగ్జరీ బస్సు నిలిపే స్టేజీలలో బయ్యారంను చేర్చారు. సూపర్ లగ్జరీ బస్సు బుధవారం నుంచి బయ్యారంలో ప్రయాణికులను ఎక్కించుకోవడం మొదలుపెట్టారు. దీంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ దీనికి కృషిచేసిన జర్నలిస్టులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

ప్రజల సంక్షేమానికి అంకితభావంతో కృషి



- సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పని చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. బుధవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కేసముద్రం, నెల్లికుదురు, ఇనుగుర్తి, గూడూరు, మహబూబాబాద్ పట్టణానికి వివిధ గ్రామాలకు సంబంధించిన 205 మంది బాధితులకు మంజూరైన రూ.56,06,000 రూ సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అంకితభావంతో పనిచేస్తుందన్నారు. ముఖ్యంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు, వైద్య చికిత్సల కోసం లేదా అత్యవసర సమయంలో ఆర్థికసాయం అవసరమైన సందర్భాల్లో సీఎం సహాయనిధి ద్వారా అందిస్తున్న సాయాన్ని వారు విశేషంగా కొనియాడారు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతి పేద కుటుంబానికి అండగా నిలబడే విధంగా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. సీఎం సహాయనిధి పథకం, కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాకుండా, సంక్షోభ సమయాల్లో ప్రజలకు ఆశాకిరణంగా ఉంటుందన్నారు.. ఈనిధి ద్వారా అనేక కుటుంబాలకు జీవనోపాధి కోసం మద్దతు లభిస్తోందని, దాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలను గుర్తించి తక్షణ సాయం అందించే ఈవిధానం రాష్ట్రంలోనే ప్రత్యేకమైనదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమేనన్నారు. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు రామరాజు, లక్ష్మీనారాయణ జిల్లా నాయ కులు, పట్టణ నాయకులు, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ కౌన్సిలర్లు, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- ఎన్ఆర్ఈజీఎస్, పెన్షన్స్, యూనిఫామ్స్, సెర్ప్‌కు సంబంధించిన పనులు వేగవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్‌కుమార్ సింగ్

నవతెలంగాణ-మహబూబాబాద్



రాజీవ్ యువ వికాసం దరఖాస్తుదారులకు అన్ని ఏర్పాటు చేయాలని,

ఈవేసవి కాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా తాగునీటి సరఫరాకు అన్ని చర్యలు తీసుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ పెన్షన్స్, యూనిఫామ్ సెర్ప్‌కు సంబంధించిన పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్ సింగ్ ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, డీపీఎంలు, ఏపీవోలు తదితర అధికారులతో కలిసి రాజీవ్ యువ వికాసం పథకం అమలు, తాగునీరు సరఫరా, ఎస్ఆర్ఈఆర్‌జీఎస్ పెన్షన్స్, సెర్ప్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస పథకం ద్వారా జిల్లాలో నిరుద్యోగులైన యువతీ, యువకుల కోసం ప్రభుత్వం తీసుకున్న ఈపథకం అర్హులైన ప్రతిఒక్కరికి అందే విధంగా క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి అందరికి తెలిసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మున్సిపల్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయాలు,ప్రదేశాలలో ప్రత్యేక హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేయాలన్నారు. మండల స్థాయిలో సర్టిఫికెట్ల జారీలో ఎలాంటి జాప్యం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. దరఖాస్తుదారులకు పూర్తి గైడ్ చేయుటకు సిబ్బంది నియమించాలని సూచించారు. జిల్లా ప్రత్యేక అధికారులు ఉదయం, సాయంత్రం రాజీవ్ యువ వికాసంపై నివేదికలు సమర్పించాలన్నారు. జిల్లాలో తాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గత సంవత్సరం, ఈసంవత్సరం వేసవికాలం యాక్షన్ ప్లాన్ ప్రకారం మున్సిపల్, పంచాయతీరాజ్, మిషన్ భగీరథ, ఎంపీడీవోలు గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు ప్రణాళిక సిద్ధం చేసుకుని ప్రజలకు తాగునీరు అందించుటకు సిద్ధంగా ఉండాలని సూచించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, సెర్ప్ పెన్షన్, సదరం, యూడీఐడీ పోర్టల్ ద్వారా సర్టిఫికెట్లు తదితర అంశాలపై ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకొని నిజమైన లబ్ధిదారులకు వేగంగా సేవలను అందించాలన్నారు. ఈసమావేశంలో అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు, (రెవెన్యూ), లెనిన్ వత్సల్ టోప్పో, కె.వీర బ్రహ్మచారి, డీఆర్‌డీవో ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదనరాజు, జడ్పీ సీఈవో పురుషోత్తం, డీపీవో హరిప్రసాద్, ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనారిటీ సంక్షేమ అధికారులు నరసింహస్వామి, శ్రీనివాస్, దేశి రామ్, మండల ప్రత్యేక అధికారులు మరియన్న, సురేష్, శ్రీమన్నారాయణ, విజయనిర్మల, ఇరిగేషన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లు డ్రైనేజీలను నిర్మించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య
- మట్టి రోడ్లను పరిశీలిస్తున్న సీపీఐ(ఎం) బృందం

నవతెలంగాణ-మరిపెడ



మండలంలోని అబ్బాయి పాలెం గ్రామంలో అన్ని బజార్లకు సీసీ రోడ్లు, డ్రైనేజీలను నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య అన్నారు. బుధవారం సీపీఐ(ఎం) బృందం ఇంటింటా సర్వే నిర్వహించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా నాయకులు అలువాల వీరయ్య మాట్లాడుతూ జనాభా పెరిగిన కొద్దీ ఇండ్లు పెరుగుతున్నాయని, గ్రామం విస్తారంగా విస్తరిస్తున్న సందర్భంలో కాలనీలు ఏర్పడుతున్నట్లు తెలిపారు. గత వర్షాకాలంలో బీసీ కాలనీలో వరద నీరు వచ్చి ఇండ్లు నీట మునిగాయని ప్రజలు వారికి వివరించారు. సరైన డ్రైనేజీ లేక మురికి నీరు ఇండ్లలోకి చేరుతుందని తెలిపారు. అన్ని బజార్లకు సీసీ రోడ్లు ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) పోరాట ఫలితంగా రూ.15 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణాలు జరుగుతున్నాయని ఇంకా మరికొన్ని రోడ్లు రావాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, గ్రామ శాఖ కార్యదర్శి కొండ ఉప్పలయ్య, మండల కమిటీ నాయకులు. బాణాల రాజన్న, నందిపాటి వెంకన్న, జిన్న లచ్చయ్య, కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్, జినక వెంకన్న, వడ్లకొండ గంగరాజు, కామెండ్ల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

చదువులు కొనసాగించండి తల్లిదండ్రులకు పేరుతేవాలి: ఎంఈవో

నవతెలంగాణ-కొత్తగూడ



నేటితో పది పరీక్షలు ముగిసిన సందర్భంగా గాంధీ నగర్ గురుకుల పరీక్ష కేంద్రంలో పరీక్షల అనంతరం ఎంఈవో గుమ్మడి లక్ష్మి నారాయణ విద్యార్థులతో మాట్లాడుతూ పదిలో ఉత్తీర్ణత సాధించిన ప్రతి విద్యార్థి ఇంటర్, ఆపై చదువుల్లో రాణించి ఉన్నతులుగా జీవితంలో స్థిరపడాలని సూచించారు. జీవితంలో పదో తరగతి తొలి మెట్టు ఇక్కడ పట్టు తప్పకుండా ముందుకెళ్లాలని, తప్పినా నిరుత్సాహానికి లోనుకావద్దన్నారు. . ముఖ్యంగా మొబైల్ ఫోన్ ఎంత అవసరమో అంతే ప్రమాదం కూడా ఉందని, అవసరానికి మించి ఉపయోగించడం అలవాటు చేసుకోవాలన్నారు. ఇంటర్‌తో పాటు గురుకుల పాఠశాలలు, పాలిటెక్నిక్, ప్రతి దానికి ధరఖాస్తు చేసుకోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో కానిస్టేబుల్ ప్రశాంత్ ఆలూరి కృష్ణ, సీఆర్పీ ఉపేందర్ పాల్గొన్నారు.

సైబర్‌నేరాలపై అవగాహన

నవతెలంగాణ-కొత్తగూడ(గంగారం)



మండలంలోని మడగూడ గ్రామంలో సైబర్ జాగరుకత దివస్ సందర్భంగా గ్రామ యువతకు, గంగారం కేజీబీవీ విద్యార్థినులకు సైబర్ మోసాల పట్ల అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈమధ్యన బెట్టింగ్ యాప్‌ల ద్వారా ఎంతో మంది యువత లక్షల రూపాయలను పోగొట్టుకొని అప్పులపాలై బలవన్మరణాలకు పాల్పడుతున్నారన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బెట్టింగ్ యాప్‌ల జోలికి పోవద్దని సూచించారు. అదే విధంగా అపరిచితులకు ఓటీపీలు చెప్పవద్దని, అనుమా నస్పద లింకులపై క్లిక్ చేయవద్దని, గుర్తింపు లేని యాప్‌ల ద్వారా లోన్లు తీసుకోవద్దని, ఎవరైనా పోలీసులమని చెప్పి వీడియో కాల్ ద్వారా సంప్రదించి డిజిటల్ అరెస్టు గురించి మాట్లాడినట్లయితే లేదా మీకు సంబంధించిన పార్సెల్‌లో డ్రగ్స్ ఉన్నాయని బెదిరించిన ఎడల వారు నకిలీ పోలీసులని గుర్తిం చాలన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు ఏవిధంగా సంప్రదించినా ఎట్టి పరిస్థితుల్లో వారికి ఆన్‌లైన్ ద్వారా డబ్బులు పంపవద్దన్నారు. ఎవరైనా సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు కాల్ చేసి లేదా డబ్ల్యూ డబ్ల్యూ. సైబర్ క్రైమ్. గవ్ . ఇన్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలన్నారు.

యూనివర్సిటీ భూముల వేలంపాటను విరమించు కోవాలి: సీపీఐ(ఎం)









- లేకుంటే ప్రభుత్వానికి పతనం తప్పదు

నవతెలంగాణ-మహబూబాబాద్:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను ఆపాలని, విద్యార్థులు ప్రజా సంఘాలపై పెట్టిన కేసులను విరమించుకోవాలని కోరుతూ సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక వివేకానంద సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు. ఈకార్యక్రమం సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి బానోతు సీతారాం నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు మాట్లాడారు. రాష్ట్ర రాజకీయం భూమి కేంద్రంగా సాగుతున్నదని, భూముల్లో పేదలు ఎర్రజెండాలను పాతిన కార్యక్రమాలను చూశాంకాని భూమిని పరిరక్షించాలని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టొద్దని పోరాటాలు చేయడం అరుదుగా చూస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సమ్మెట రాజమౌళి, దుడ్డెల రామ్మూర్తి, రావుల రాజు, చీపిరి యాకయ్య, కుమ్మరి కుంట్ల నాగన్న, నక్క సైదులు, బానోతు వెంకన్న, చాగంటి భాగ్యమ్మ, గౌని వెంకన్న, ఎర్ర శ్రీనివాస్, ఎస్‌కే.రజాక్, ఇల్లుటూరి లాలయ్య, వాంకుడోతురమాదేవి, పంజాల ఉపేంద్ర, మందుల మహేందర్, పులుగుజు వెంకన్న, ఎస్ఎఫ్ఐ నాయకులు బానోతు సింహాద్రి, ఆఫీసు కార్యదర్శి మచ్చ వెంకన్నలు పాల్గొన్నారు.

తొర్రూర్

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపాటను ఆపి యూనివర్సిటీ భూములను యూనివర్సిటీకి అప్పజెప్పాలని లేనిఎడల కాంగ్రెస్ ప్రభుత్వం పతనం తప్పదని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం సీపీఐ(ఎం) పార్టీ తొర్రూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తొర్రూర్ గాంధీ సెంటర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అశోక్ మాట్లాడుతూ హైదరాబాద్ హెచ్‌యూసీలో విద్యార్థులు, ప్రజా సంఘాలపై పెట్టిన కేసులను విరమించుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. భూమి పరిరక్షణ కోసం సీపీఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ వేలంపాటను వెంటనే విరమించుకోవాలని ప్రతిపక్ష నాయకులపై, విద్యార్థి సంఘాల నాయకులుపై పెట్టిన కేసులను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో రాష్ట్ర ప్రభుత్వానికి పతనం తప్పదని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి ఎండీ.యాకూబ్, మండల కమిటీ సభ్యులు జమ్ముల శ్రీను, దొనక దుర్గయ్య, కొమ్మనబోయిన యాకయ్య, గజ్జి రామ్మూర్తి, నజీర్, దొమ్మటి సోమయ్య , కొండ అయిలమల్లు, మైపాషా, వెంకటేశ్వర్లు, రవి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

మరిపెడ

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను అమ్మవద్దంటూ విద్యార్థులు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపిన వామపక్ష నాయకులను అక్రమంగా అరెస్టు చేసి నిర్బంధించడాన్ని నిరసిస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. బుధవారం మరిపెడ పట్టణ కేంద్రంలోని స్థానిక గోవిందరెడ్డి షాప్ సెంటర్ ఖమ్మం-వరంగల్ జాతీయ రహదారిపై నిరసన చేశారు. ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అలువాల వీరయ్య మాట్లాడుతూ హైదరాబాదు సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలం పాటను ఆపాలని, ప్రజాసంఘాల నాయకులపై కేసులను విరమించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. భూమి పరిరక్షణ కోసం విద్యార్థులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి సీపీఐ(ఎం) మద్దతు ఉంటుందన్నారు. భవిష్యత్తులో ప్రజా పోరాటాలకు పార్టీ మద్దతు అండగా ఉంటామన్నారు. ఈకార్యక్రమంలో మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్, నాయకులు బాణాల రాజన్న, కందాల రమేష్, కొండ ఉప్పలయ్య, నందిపాటి వెంకన్న, ఎర్ర వెంకన్న, వడ్లకొండ గంగరాజు, తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్:

హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) విద్యార్థుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ, ప్రభుత్వ భూములను అప్పనంగా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్న రేవంత్ రెడ్డి తీరును నిరసిస్తూ బుధవారం డోర్నకల్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలోబుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఉప్పునపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వేలం వేయడం దారుణమని, పోరాటం చేస్తున్న విద్యార్థులపై లాటి చార్జీలు అక్రమ అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేయాలని చూస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు, ప్రజాస్వామికవాదులు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సీపీఐ(ఎం) పార్టీ మండల నాయకులు పెంటిక వెంకట్రములు, కొడవాండ్ల సైదులు, దాసరి మల్లేశం, జిన్నె రమేష్, పొన్నం శ్రీనివాస్, మేకపోతు అంజయ, బీఆర్‌వీ రమణ, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు, కార్యదర్శి, కొడవండ్ల ఉదయ్, షక్ మౌలానా, నాగేంద్రబాబు, సందీప్‌లు పాల్గొన్నారు.

గార్ల:

హైదరాబాద్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ భూములను బలవంతంగా లాక్కోవద్దని, శాంతియుతంగా అందోళన చేస్తున్న విద్యార్థులపై జరిపిన లాఠీచార్జీని ప్రతి ఒక్కరూ ఖండించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అలువాల సత్యవతి కోరారు. సెంట్రల్ యూనివర్శిటీకి చెందిన 400 ఎకరాల భూమిని వేలం వేయ వద్దని అందోళన చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, సీపీఐ(ఎం) నాయకులపై అక్రమ అరెస్టులు, నిర్బంధాలను నిరసిస్తూ సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యవతి మాట్లాడుతూ యూనివర్శిటీ భూముల వేలం పాటను తక్షణమే ఆపాలని, అందోళనకారు లపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వి.వెంకటేశ్వర్లు, టి.రమా, సీహెచ్.మౌనిక, బి.లోకేశ్వర్‌రావు, ఎస్‌కే.మౌలానా, ఎ.రామకృష్ణ, అశోక్, వి.మోహన్, ఎస్.నాగరాజు, వెంకటేశ్వర్లు, సీపీఐ(ఎం) కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

సర్వాయి పాపన్న స్ఫూర్తితో సామాజిక న్యాయానికై ఉద్యమిద్దాం









- కేజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మేకపోతుల వెంకటరమణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ఒక సామాన్య కల్లుగీత కార్మిక కుటుంబంలో పుట్టిన సర్వాయి పాపన్న సమాజం బాగుండాలని కోరుకున్నాడు. అందుకు సిద్ధమై కల్లుగీసే కత్తిని పక్కన పెట్టి ఖడ్గం చేతపట్టాడు. మొగలు సైన్యంపై తిరగబడ్డాడు. విజయం సాధించి మంచి పాలన అందించాడు. అందుకే వారి స్ఫూర్తితో నేడు సమాజంలో అసమానతలకు వ్యతిరేకంగా పోరాటం చేయాలి.భారత రాజ్యాంగంలో చెప్పినట్టుగా ఆర్థిక, సామాజిక, రాజకీయ సమానత్వం కై ఉద్యమించాలని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ అన్నారు. బుధవారం మహబూబాబాద్ జిల్లాలోని సర్దార్ సర్వాయి పాపన్న సెంటర్‌లో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. పాపన్న గురించి నేటి తరానికి చెప్పడంతో పాటు కష్ట జీవుల తరఫున నిలబడి పోరాటం చేయడమే వారికి నిజమైన నివాళి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని లేని పక్షంలో సర్వాయి పాపన్న, కంటమయ్య, రేణుక ఎల్లమ్మ స్ఫూర్తితో ఉద్యమానికి సిద్ధమవ్వాలని గీత కార్మికులకు పిలుపునిచ్చారు.

మహబూబాబాద్:

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వ వర్ధంతి వేడుకలు, విగ్రహ కమిటీ అధ్యక్షులు జెర్రిపోతుల వెంకన్న గౌడ్ అధ్యక్షతన పాపన్న గౌడ్ సెంటర్ (కురవి బస్ స్టాప్) పాపన్న గౌడ్ విగ్రహం వద్ద బుధవారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో విశిష్ట అతిథులు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి నరసింహస్వామి మాట్లాడుతూ ఈ వర్ధంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. వముఖ్య అతిథులు కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎంవీ రమణ మాట్లాడుతూ మూడు శతాబ్దాల క్రితమే బహుజన రాజ్యాం కావాలని కొట్లాడిన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఇప్పుడు బహుజన రాజ్యాధికారి కోసం అందరూ పాటుపడాలని తెలియజేశారు. ఈకార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ముత్యం వెంకన్న గౌడ్, మహబూబాబాద్ జిల్లా గోపా వ్యవస్థాపక అధ్యక్షులు బిక్కి వెంకటేశ్వర్లు గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గౌని వెంకన్నగౌడ్, అధ్యక్షులు యమగాని వెంకన్న, గునుగంటి మోహన్‌గౌడ్, పాపన్న గౌడ్ విగ్రహ నిర్మాణం కమిటీ పెద్దలు గునిగంటి కమలాకర్ గౌడ్, నక్క నాగార్జున గౌడ్, సుదగాని నరేష్ గౌడ్, మీడియా అధ్యక్షులు చిత్తనూరి శ్రీనివాస్ గౌడ్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ గండి వీరేందర్ గౌడ్, కార్యదర్శి పెద్ది వెంకన్న గౌడ్, మోకు దెబ్బ జిల్లా అధ్యక్షుడు ముంజాల రాజేంద్రగౌడ్, బూడిగే భద్ర సేన గౌడ్, లింగాల వీరభద్రం గౌడ్, కరెంగుల జైపాల్ గౌడ్, గీత పనివారల సంఘం జిల్లా నాయకులు తండ సందీప్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

తొర్రూర్:

రాచరికాన్ని ఎదిరించి స్వేచ్ఛ కోసం గోల్కొండను ఆక్రమించి ఉద్యమించిన మహనీయుడు, ప్రజలకు స్వేచ్ఛ కోసం బడుగు, బలహీన వర్గాల కోసం పోరాడిన వ్యక్తి పాపన్న గౌడ్ అని కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంవీరమణ అన్నారు. డివిజన్ కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలను గౌడ సంఘాల ఆధ్వర్యంలో బుధవారం అమరవీరుల స్థూపం వద్ద ఉన్న పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ను స్ఫూర్తిగా తీసుకొని రాజ్యాధికారం దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గోపా జిల్లా అధ్యక్షుడు కుర్ర శ్రీనివాస్ గౌడ్, గోపా డివిజన్ అధ్యక్షుడు తాళ్లపల్లి రమేష్‌గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గునిగంటి మోహన్, జిల్లా అధ్యక్షుడు ఎం.వెంకన్న మండల ప్రధాన కార్యదర్శి ధీకొండ మధు, జీఎస్‌పీఎస్ అధ్యక్షుడు ధీకొండ శ్రీనివాస్, కేఎస్ పీఎస్ అధ్యక్షుడు నాగపురి అశోక్ గౌడ్, ప్రధాన కార్యదర్శి కె.మహేష్ కుమార్‌గౌడ్, ఎస్ఎస్ పీజీఏ అధ్యక్షుడు చీకటి అశోక్ గౌడ్, అధ్యక్షుడు నిమ్మల శేఖర్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు కనక మహాలక్ష్మి గౌడ్, సంఘం నాయకులు చామకూరి ఐలయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

బహుజనుల వీరుడు గోల్కొండ కోటను జయించిన యోధుడు గౌడ జాతి ముద్దుబిడ్డ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 365వ వర్ధంతిని బుధవారం మండల కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాపన్న చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో సంఘం జిల్లా, మండల నాయకులు తాళ్లపల్లి కృష్ణాగౌడ్, టి.విజయ రాముడుగౌడ్, టి.శ్రీనివాస్‌గౌడ్, ఎం.రవిగౌడ్, వీరన్న, సత్యనారాయణ, కుమార్, సమ్మయ్య, వెంకన్న, శ్రీను, వెంకన్న, కృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం:

మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 378 వ వర్ధంతిని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మండ రాజన్న గౌడ్, బత్తిని రామ్మూర్తి, బసవ శ్రీను, మండ యాకయ్య, కందాల వీరన్న, యరసంగి వీరంకులు, బొలగని పరదేశి, ఆకుల శీను, యువకులు తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ డీఎంహెచ్‌వోగా రవిరాథోడ్ బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లా డీఎంహెచ్‌వో ప్రభుత్వం రవిరాథోడ్‌ను నియమించింది. బుధవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్‌లోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో రవి రాథోడ్ బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేసిన డాక్టర్ గుండాల మురళీధర్ పదవీ విరమణ పొందారు. ప్రస్తుతం రవి రాథోడ్ భూపాలపల్లి జిల్లా డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పనిచేస్తున్నారు.

IN THE COURT OF THE HON'BLE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT KOTHAGUDEM
H.M.O.P. NO. 89 OF 2024

BETWEEN:

Lingampalli Gopi ....Petitioner

AND

Lingampalli Uma ....Respondent

To

Lingampalli UMA, W/o. Gopi, Age: 32 years, Occ: Private Works, R/o. Madhapuram Village, Mahaboobabad Mandal and District.

Please take Notice that the above HMOP filed by the petitioner against you for restitution of conjugal rights and above case is posted to **25-04-2025** for your appearance. Your should appear before the above said Hon'ble Court on **25-04-2025 at 10.30 A.M.** In person or through an Advocate. In default you would be set exparte and the above case will be adjudicated by the Hon'ble Court, in your absence.

//By order of the Hon'ble Court//

ARIKALA RAVI KUMAR
PITTALA RAMA RAO

Kothagudem ADVOCATES,
Dt:02-04-2025 KOTHAGUDEM

ల్యాబ్ టెక్నీషియన్స్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

నవతెలంగాణ-మల్హర్‌రావు



జాతీయ ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషిన్ దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం మండల కేంద్రమైన తాడిచెర్ల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో తాడిచెర్లలోని 108 అంబులెన్స్ టెక్నీషియన్ అడ్డూరి భాస్కర్, ప్రైమరీ హెల్త్ సెంటర్ ల్యాబ్ టెక్నీషియన్ వర్షిణిప్రియ లకు కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు దండు రమేష్,కాంగ్రెస్ నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా రమేష్ మాట్లాడారు జాతీయ ఎమర్జెన్సీ టెక్నీషియన్ దినోత్సవం సంధర్భంగా టెక్నీషన్స్ గొప్పతనాన్ని ఆయన కొనియాడారు,మనిషికి వచ్చిన జబ్బు ఎలాంటిదో తెలుసుకుని దవీకరించేది టెక్నీషియన్ మాత్రమేన్నారు. మండల ప్రజలకు సేవల కోసం. అంబులెన్స్ కావాలని అడగగానే రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు 108 అంబులెన్స్ కేటాయించడం జరిగిందన్నారు.మండల ప్రజలు అంబులెన్స్ సేవలు వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కేసారపు చెంద్రయ్య,మేనం శ్రీనివాస్,తిర్రి సమ్మయ్య కుంట సదానందం,ఆకుల శ్రీనివాస్,రావుల ఆంజనేయులు,మేడగాని చంద్రమౌళి పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-లింగాలఘణపురం



మండల కేంద్రానికి గ్రామ మాజీ ఉపసర్పంచ్ ప్యాట ముత్తయ్య అనారోగ్య కారణంగా ఇటీవల మరణించగా బుధవారం వారి స్వగృహంలో వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. గ్రామంలో వేముల ముత్తయ్య అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. గ్రామంలో కుటుంబ ఆర్థిక సమస్యతో బాధపడుతూ ఇటీవల బలవన్మరణానికి పాల్పడిన గ్యాదరి దుర్గప్రసాద్ కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు గ్రామస్థుల సహకారంతో కుటుంబానికి అండగా ఉంటానని తెలిపారు . గ్రామంలో ఇటీవల అనారోగ్య సమస్యతో ఎదునూరి రమేష్ మరణించగా వారి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. వారితో పాటుగా మండల పార్టీ అధ్యక్షులు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్ , ప్యాక్స్ చైర్మన్ మల్ల శ్రీశైలం, జీడికల్ దేవస్థానం చైర్మన్ ఏలే మూర్తి, డైరెక్టర్లు నీలం మోహన్ , బుద్రెడ్డి శ్రీలతరెడ్డి, బీసీ సెల్ జిల్లా చైర్మన్ లోక్కుట్ల ప్రవీణ్, మాజీ సర్పంచ్ దూసరి గణపతి, మండల పార్టీ ఉపాధ్యక్షులు పడిదే రాజశేఖర్, గ్రామ శాఖ అధ్యక్షులు బుద్రెడ్డి రాజా రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీలు కేమిడి బిక్షపతి, గవ్వల మల్లేష్ మోటే వీరస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ బుషిగంపల ఆంజనేయులు, బత్తిని అశోక్ కుమార్ గౌడ్, కారంపూడి చంద్రయ్య, బెజ్జం ఆంజనేయులు, జంపన్న, మండల సోషల్ మీడియా కన్వీనర్ దేవరాయ రాజు, యూత్ అధ్యక్షులు దాసరి కిషోర్, మేడే మధు, లక్ష్మణ్, బోయిని శివకృష్ణ, గట్టగల్ల కష్ణ , ప్యాట మహేందర్, రామచందర్, కిషన్, రంజిత్, క్రాంతి తదితరులు ఉన్నారు.

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిద్దాం

నవతెలంగాణ-లింగాలఘణపురం



బహుజన విప్లవ వీరుడు మొగుల్ సామ్రాజ్య పాలకులను తరిమి కొట్టిన యోధుడు బడుగు బలహీన వర్గాల మహారాజ్ సర్దార్ సర్వాయి పాపన్న 315 వ వర్ధంతి సందర్భంగా మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బస్వగాని మహేం దర్‌గౌడ్, దుసారి గణపతి,సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జొన్నగోని శ్రీనివాస్,జిల్లా కమిటీ సభ్యులు బుషిగంపల సమ్మయ్య,బైరగోని వెంకటయ్య,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సురుగు రాజేష్, బస్వగని ఉపేందర్, అనిల్,కోతి రాములు,టీ.వీర స్వామి, సొసైటీ ఉపాధ్యక్షులు బెజ్జం ఆంజనేయులు,కల్లు గీత కార్మిక సంఘం యువజన సంఘం అధ్యక్షులు ఎడ్ల యాకుబ్, బెజ్జం అశోక్,ఆకుల నాగరాజు,జుట్టు యాకేష్ , సోషల్ మీడియా కన్వీనర్ ఎడ్ల వసంత్ కుమార్ బోయిని జంపి,బోయిని శివకష్ణ, బోయిని లక్ష్మణ్,పులకరం కష్ణ,సోమస్వామి,గంగాదేవి క్రాంతి కుమార్,పులకరం యాకయ్య,పాల్గొన్నారు..

లాస్యను ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి



మండలంలోని లక్ష్మీనారాయణపురం గ్రామానికి చెందిన పులి రాజేశ్వరి సుధాకర్ గౌడ్ కుమార్తె చిన్నారి లాస్య వస్త్రాలంకరణ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గల శుభం గార్డెన్ లో బుధవారం నిర్వహించిన వస్త్రాలంకరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యకమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, లక్ష్మీనారాయణ పురం గ్రామ పార్టీ అధ్యక్షుడు మజ్జిగ కొమురయ్య, సోషల్ మీడియా నాయకులు గూడ రవీందర్, మాజీ ఎంపీపీ గడ్డం యాక సోమయ్య, నాయకులు మాదాసు హరీష్ గౌడ్, బండిపెల్లి మనమ్మ, మాజీ సర్పంచ్ గిలకత్తుల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మలిదశ ఉద్యమకారుల సమస్యలను పరిష్కరించాలి

ఈనెల 4న ఉద్యమకారుల ఫోరం బస్సు యాత్ర ముగింపు

ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు యాకయ్య గౌడ్

నవతెలంగాణ-పాలకుర్తి




తెలంగాణ సాధన కోసం మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి ఆదుకోవాలని ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు మొలుగూరి యాకయ్య ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం మండల కేంద్రంలో ఫోరం మండల అధ్యక్షుడు అనుముల అంజి రావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు నలమాస రమేష్‌గౌడ్‌తో కలిసి యాకయ్య గౌడ్ మాట్లాడుతూ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ ఈనెల 4న ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో భువనగిరిలో బస్సు యాత్ర ప్రారంభమై జనగామ, రఘునాథపల్లి, స్టేషన్ఘన్పూర్, హనుమకొండ నుండి పోరాటాల గడ్డ పాలకుర్తికి చేరుకుంటుందని తెలిపారు. పాలకుర్తిలో ఉద్యమకారులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి బస్సు యాత్రను ముగిస్తామన్నారు. మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికి 250 గజాల ఇళ్ల స్థలాన్ని ఉద్యమకారులకు కేటాయించి, ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు. ఉద్యమకారుల అభ్యున్నతి కోసం రాష్ట్రంలో ప్రత్యేక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి ఉద్యమకారులను సంక్షేమ బోర్డుకు చైర్మన్‌గా నియమించాలని కోరారు. మలిదశ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులందరికి హెల్త్ కార్డులు, బస్సు పాసులు ఇవ్వాలన్నారు.

ఉద్యమకారులకు ప్రతినెల పెన్షన్ అందించి ఆదుకోవాలని అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. ఉద్యమకారులకు సంక్షేమ పథకాల అమలు కోసం ప్రత్యేక జీవోను విడుదల చేయాలని అన్నారు. ఉద్యమకారుల సమస్యలను అమలు చేయాలని కోరుతూ నిర్వహిస్తున్న ఉద్యమకారుల బస్సు చైతన్య యాత్రను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు ముద్దసాని వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి కొండ వెంకన్న, నరసింహారెడ్డి, అల్లాబాబు, సంఘీ వెంకన్న, మాటూరి యాకయ్య గౌడ్, ఎడవెల్లి దండయ్య, నారగోని ఎల్లయ్య, యతిపతి శ్రీకాంత్, గన్న కష్ణమూర్తి, గుగులోతు రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన అభిగౌడ్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



జనగామ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్‌గా నియమితులైన సందర్భంగా ఎన్ఎస్‌యుఐ జిల్లా అధ్యక్షులు చిలువేరు అభిగౌడ్ బుధవారం కలెక్టర్, డిసిపి రాజా మహేంద్రనాయక్, సిఐ దామోదర్ రెడ్డితో పాటు వివిధ శాఖల అధికారులనను వివిధ మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం తరపున రవాణా శాఖకు సంబంధించిన అన్ని రకాలుగా విద్యార్థి, యువకులకు, ప్రజలకి అవగాహన కల్పించడంతో పాటు అందరూ బాధ్యతాయుతంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఆక్సిడెంట్ అయిన వారికి ప్రభుత్వం తరపున కూడా తగిన సహాయ సహకారాలు అందేలా చూడాలన్నారు. డిసిపి మాట్లాడుతూ యువకులు, ప్రజలు బెట్టింగ్స్ వల్ల ప్రాణాలు కోల్పోతున్నారు.

రవాణా శాఖకు సంబంధించిన జాగ్రత్తలతో పాటు జీవితానికి సబంధించిన అవగాహన కూడా కల్పించాలని సూచించారు. ఆర్‌టిఏ మెంబెర్ గా నియమితులైన సందర్భంగా అభిగౌడ్‌కు వారు శుభాకంక్షాలు తెలిపారు.

నేటి నుండి పాదయాత్రలు

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ పలిమెల మహ ముత్తారం కాటారం మండలాలలో నేటి నుండి జై బాపు జై భీమ్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాబు ఆయా మండలాల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ గుండె బోయిన చిన్నాన్న వేమునూరు ప్రభాకర్ రెడ్డి పక్కల సడవలి తెలిపారు ప్రతిరోజు రెండు లేక మూడు గ్రామాల పాదయాత్ర నిర్వహించడం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ చేపట్టిన పథకాల గురించి విస్తతంగా ప్రచారం చేయడంతో పాటు రాజ్యాంగం కల్పిన హక్కుల గురించి ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు వివరించడం జరుగుతుందని వారు తెలిపారు ఆయా గ్రామాలలో ప్రతి గ్రామానికి ఆ గ్రామానికి చెందిన బాధ్యులు ఈ పాదయాత్రను విజయవంతం చేయడానికి కషి చేయాలని వారు పేర్కొన్నారు.

ఎన్నికల ముందు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ప్రభుత్వం



నవతెలంగాణ-గణపురం

ఎన్నికల ముందు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సన్న బియ్యం పంపిణీ చేస్తాన న్న మాట నిలబెట్టుకుని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. బుధవారం మండలంలోని చెల్పూర్ సొసైటీలోసన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబి య్యంను అందిస్తామన్నారు. రాష్ట్ర ఆర్థికపరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీల ను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు. శ్రీమంతుల ఇళ్లలో తిన్న ట్లే.. పేద ప్రజలు కూడా ప్రతిరోజూ సన్నబియ్యం తినేలా చేయాలనే సంకల్పం తోనే

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా సన్నబియ్యం అందించే పథకాన్ని ప్రారంభించామని తెలిపారు

టేకుమట్ల : టేకుమట్ల మండలంలోని సుబ్బక్కపల్లి గ్రామంలో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని చిట్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ లింగంపల్లి కిరణ్ రావు బుధవారం సన్న బియ్యం పంపిణీ ప్రారంభించడం జరిగింది అనంతరం వారు మాట్లాడుతూ ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి గారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తూ రాష్ట్ర అభివృద్ధి కోసం పేదల సంక్షేమం కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకొచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తు మహిళలకు నిరుద్యోగులకు రైతులకు ,కూలీలకు ఎన్నో పథకాలను తీసుకొచ్చి ఆదుకుంటున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వంవానికకి దక్కింది అలాగే నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత గౌరవనీయులు పెద్దలు భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గెలిచి 15 నెలలు గడిచిన కాలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను కోట్లాది రూపాయలను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తు. రోజుకు 18 గంటలు అహర్నిశలు కష్టపడుతూ ప్రజల శ్రేయస్సు అభివృద్ధిలో దూసుకుపోతున్నారు రాష్ట్రం ప్రభుత్వం ఎస్సీ ,ఎస్టీ ,బీసీ మైనార్టీలకు రాబోయే రోజులలో ఇంకెన్నో పథకాలు తీసుకొచ్చి పేదలను ఆదుకునే దిశగా కషి చేస్తున్నారు అని కొనియాడారు రేషన్ షాపులలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాచమల్ల సంపత్, ప్రధాన కార్యదర్శి బొడ్డు కుమార్, నల్ల సారయ్య, లింగంపల్లి బాపూరావు, సముద్రాల రాజయ్య సుంకరి రాజయ్య, కేతరాజు శ్రీనివాస్, రామలింగం, రేషన్ షాప్ డీలర్ ఆనందపు లావణ్య ,రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బీఆర్.అంబేడ్కర్, రాజ్యాంగాన్ని గౌరవించుకుందాం



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్ మండలం రాపెల్లి కోట గ్రామం లో బుధవారం ఏఐసీసీ మరియు టీపీసిసి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యకమంలో ట్రేడ్ ప్రమోషన్ కమిషన్ చైర్మన్ అయితే ప్రకాష్ రెడ్డి శ్రీపాద ట్రస్ట్ చైర్మన్, దుద్దిళ్ల శ్రీను బాబు పాల్గొని గ్రామం లో పాద యాత్ర నిర్వహించారు. గ్రామ వీధుల్లో తిరుగుతూ -జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సందేశం ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా దుద్దిల్ల శ్రీను బాబు మాట్లాడుతూ మహాత్మాగాంధీ ,అంబేద్కర్,రాజ్యాంగాన్ని గౌరవించుకుందామన్నారు. ఈ మూడు సూత్రాల మీద దేశం మొత్తం మీద కార్యక్రమం జరుగుతుంది జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ నినాదాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ కాంగ్రెస్ కాంగ్రెస్ అధ్యక్షులు కోటరాయాబు పార్టీ మండల అధ్యక్షులు ఎండి అక్బర్ ఖాన్ గ్రామ శాఖ అధ్యక్షులు కల్లగట్టయ్య యూత్ నాయకులు కాట్రేవుల నవీన్ యాదవ్ ఎస్సీ సెల్ నాయకులు ఎస్టీ సెల్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

టేకుమట్ల : పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ ఆధ్వర్యంలో టేకుమట్ల మండలం రాఘవపూర్ గ్రామంలో ప్రారంభమైన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర జై బాపు జై భీమ్ జై సంవిదాన్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు రాఘవపురం లో ప్రారంభమైన పాదయాత్ర గర్మిళ్లపల్లి లో ముగించారు గరిమిళ్ళపల్లి కాంగ్రెస్ నాయకులకు జాతీయ జెండాను రాఘవపురం కాంగ్రెస్ నేతలు అందించి విజయవంతం చేశారు ఈ పాదయాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇన్చార్జి శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ బిజెపి ఈ మధ్యకాలంలో మహాత్మా గాంధీని బాబాసాహెబ్ అంబేద్కర్ ను రాజ్యాంగాన్ని అవహేళనగా మాట్లాడుతూ పైశాచిక ఆనందం పొందుతున్న మతతత్వ బిజెపి పార్టీని దేశం నుంచి తరిమికొట్టేందుకు ప్రజలంత సిద్ధం కావాలని నాయకులు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు భారతదేశ స్వతంత్ర పోరాటంలో గాంధీ కుటుంబం చేసిన త్యాగాలను దేశ అభివృద్ధికి వారేసిన పునాదులను ఈ దేశ ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని స్వతంత్ర పోరాటంలో ఈ దేశానికి పునాదులు వేసిన కాంగ్రెస్ పార్టీ నాయకుల పోరాటమే ఉంది తప్ప ఈ బిజెపి ఆర్ఎస్ఎస్ నాయకులు ఎవరి పాత్ర లేదని శ్రీనివాస్ రెడ్డి గుర్తు చేశారు.

ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ మాట్లాడుతూమూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి పార్టీ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ ప్రజల హక్కులను కాలరాస్తూ బడుగు బలహీన వర్గాలకు అందాల్సిన ఫలాలు అందకుండా చేస్తూ దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతూ దేశాన్ని నీచమైన స్థితికి దిగజారుతున్నారు అని సందర్భంగా చెప్పారు కాంగ్రెస్ పార్టీ వారసులుగా దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మన పైన ఉందని స్వతంత్ర పోరాటం సలహాలు మరొక పోరాటానికి శ్రీకారం చుట్టాల్సిన సమయం వచ్చిందని ప్రజలు టిఆర్ఎస్ బిజెపి ఆర్ఎస్ఎస్ పై తిరగబడి ఈ దేశం నుంచి తరిమి కొట్టాల్సిన సమయం వచ్చిందని ఈ సందర్భంగా సతీష్ గౌడ్ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో పరిధి ఇన్చార్జిలు జిల్లా ప్రధాన కార్యదర్శిలు మండల ఉపాధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శులు జిల్లా నాయకులు మండల నాయకులు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు గ్రామ శాఖ నాయకులు గ్రామ ప్రజలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పుట్ట మధు వ్యాఖ్యలు సరికాదు

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ఐటీ పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుపై మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ వ్యాఖ్యలు సరికాదని,ఈ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లుగా కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్ పేర్కొన్నారు.బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు మంథని నియోజకవర్గాన్ని మరో సిరిసిల్ల, సిద్దిపేట, గజ్వేల్ నియోజకవర్గాలకన్న ఎక్కువ అభివృద్ధి చేయడానికె కంకన బద్ధుడై ఉన్నాడని తెలిపారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం మంత్రి చేస్తుంటే అభివృద్ధి పనులను చూస్తూ ఓర్వలేక ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నట్లుగా తెలిపారు.

మాదకద్రవ్యాల నిర్మూలన అందరి బాధ్యత

నవతెలంగాణ-మహదేవపూర్



స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల మహదేవపూర్ లో యాంటీ డ్రగ్ కో-ఆర్డి నేటర్ వేముల రమేష్ ఆధ్వర్యంలో బుధవారం మాదకద్రవ్యాలవాడకంపై అవగాహన కొరకు ప్రిన్సిపాల్ చేతుల మీదుగా డిగ్రీ కళాశాలలో 'గోడపత్రిక' ఆవిష్కరణ చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ రోజుల్లో చిన్న, పెద్ద,పల్లె ,పట్టణం అనే తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని తద్వారా కుటుంబ వ్యవస్థ చిన్నాభిన్నమై పోతుందని తల్లిదండ్రులు మాదకద్రవ్యాలపై సరైన అవగాహన కలిగి తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని స్కూల్ స్థాయినుండి కళాశాల స్థాయి వరకు విద్యార్థులు మాదక ద్రవ్యాలైనటువంటి స్మోకింగ్, గంజా యి, వైట్ క్రిస్టల్, స్నేక్ బైట్, హుక్కా, డ్రింకింగ్ వంటి మత్తు పదార్థాలు వాడడం వలన వారి బ్రెయిన్, గుండె,లివర్, కిడ్నీ, ఊపిరితిత్తుల పై ప్రభావం పడి తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని కుటుంబాలు చిన్న బిన్నమైపోతున్నాయని ఇంతటి దుష్పరిణామాలకు కారణమవుతున్న మత్తు పదార్థాలను నిర్మూ లించడం అందరి బాధ్యత అని పేర్కొన్నారు.

ఈ కార్యకమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ డి.శ్రీనివాస్, డాక్టర్. పోరికరాజు, శాఖమూరిరవీందర్, డాక్టర్ ఈ.మాధవి, డాక్టర్ టి రజిత, కే. మున్నయ్య, సిహెచ్.రాజేంద్ర, వంగపల్లి పరశురాము లు, మాధురి, రమ్య, శ్రీధర్, వెంకటయ్య, రవీందర్,విద్యార్థులు పాల్గొన్నారు.

సాయన్న సేవలు మరువలేనివి

నవతెలంగాణ-గణపురం

తెలంగాణ ఉద్యమకారుడు, దివంగత సాయన్న సేవలు మరువలేనివని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు. ముక్కెర సాయిలు ప్రథమ వర్ధంతి కార్యక్రమం బుధవారం మండల కేంద్రంలో జరగగా మండల బీఆర్ఎస్ నాయకులు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ 23 ఏండ్లు సాయన్న బీఆర్ఎస్ పార్టీకి ఎనలేని సేవలు అందించారన్నారు. ప్రజల గుండెల్లో అలుపెరగని ఉద్యమ నాయకుడిగా తనదైన ముద్ర వేసున్నారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బైరగాని కుమారస్వామి గౌడ్, భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ పొలసాని లక్ష్మీ నరసింహారావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, డాక్టర్ జన్నయ్య, కసిరెడ్డి వెంకటరమణారెడ్డి, కట్ల శంకరయ్య, పులిగిల్ల సమ్మయ్య, బత్తిని శివ శంకర్ గౌడ్, తంగెళ్లపెల్లి వెంకట్, ఈర్ల రాజు, ఆలూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి సామగ్రి అందజేత



నవతెలంగాణ-మల్హర్‌రావు(కాటారం)

ప్రమాదవశాత్తు అగ్నిప్ర మాదంలో ఇల్లు దగ్ధమై సర్వం కోల్పోయి రోడ్డున పడ్డ బాధిత కుటుంబానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేయూతనందించారు. కాటారం మండ లం దేవరాంపల్లి గ్రామానికి చెం దిన జిముడ దుర్గక్క అనే మహిళకు చెందిన ఇల్లు అగ్నిప్రమాదానికి గురై కాలి పోయింది. ఈ ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధిత మహిళను మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించి ఆమెకు నిత్యావసర సరుకులు, వంట సామగ్రి, 25 కిలోల బియ్యం అందజేశారు.అధైర్యపడవద్దు అండగా ఉంటామని ఆమెకు భరోసా ఇచ్చారు. స్థానిక తహశీల్దార్‌కు ఫోన్ చేసి అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన దుర్గక్క కుటుంబానికి తక్షణ సాయం అందించాలని కోరారు.

చిన్నారిని ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహదేవపూర్

మహదేవ్ పూర్ మండల కేంద్రం లోని పాగె రాజ్యలక్ష్మీఅశోక్ కుమార్‌ల కుమార్తె నిత్య కర్ణవేదన మహోత్సవంలో బుధవారం పాల్గొని చిన్నా రిని ఆశీర్వదించిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆయన వెంట పార్టీ మండల అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాసరావు మాజీ మహదేవపూర్ సర్పంచి శ్రీపతి బాబు మంథని నియోజకవర్గ బీసీ మహిళా అధ్యక్షురాలు కేదారి గీతా బాయ్ బి ఆర్ఎస్ నాయకులు పెండ్యాల మనోహర్ ఆనకారి ప్రకాష్ పోత వెంకటస్వామి శ్రీహరి బాబురావు నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

కోతకు గురై...ప్రమాదానికి చేరువై...!

పట్టించుకోని అధికారులు... ఆందోళనలో ప్రయాణికులు

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండలంలోని అన్సాన్‌పల్లి-కాశింపల్లి ప్రధాన రహదారి గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు రోడ్డు అడుగడుగునా భారీగా కోతకు గురై ప్రమాదానికి చేరువైంది. రోడ్డు గుండా నిత్యం వందలాది మంది ప్రయాణం సాగిస్తున్నారు. కాశింపల్లి, జంగేడు, అన్సాన్‌పల్లి, నాచారం గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి రావడానికి అలాగే మండల కేంద్రమైన తాడిచర్ల కు సైతం రావడానికి ఈ రోడ్డు మార్గం ద్వారానే ప్రయాణం చేస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే ఈ రహదారి ప్రమాదానికి గురైన సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదని ప్రయాణీకులు ఆందోళనకు గురవుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.రాత్రి వేళల్లో ప్రయాణం ప్రాణాలతో చెలగాటం అనే చందంగా మారిందని, రోడ్డు పై ఆదమరచి ప్రయాణం చేస్తే ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితి నెలకొందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఆర్టీసీ కార్గో నుండి సీతారామ తలంబ్రాలు

నవతెలంగాణ-మహదేవపూర్

టీజీఎస్ఆర్టిసి కార్గో ద్వారా లాజిస్టిక్ సర్వీస్ ద్వారా భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ ముత్యాల తలంబ్రాలను భక్తులకు వారి ఇంటి వద్దకు కేవలం 151/- రూపాయలకు మాత్రమే అందించడం జరుగుతుందని టిజిఎస్ఆర్‌టిసి విలేజి బస్ ఆఫీసర్. వేల్పుల చంద్రమౌళి తెలిపారు ఇట్టి మంచి అవకాశాన్ని భద్రాచలం సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం వెళ్లలేని స్వామి వారి భక్తులు సద్వినియోగం చేసుకొని స్వామి వారి కపకు మరియు కరుణాకటాక్షములకు పాత్రులు కాగలరని చంద్ర మౌళి తెలిపారు మహాదేవపూర్ లో కాలేశ్వరం మాజీ దేవస్థానం చైర్మన్ వామన్ రావు ఇతరుల వద్ద టికెట్ బుకింగ్ చేయించారు.

ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్

నవతెలంగాణ-మహదేవపూర్

ఎలక్షన్స్ టైం లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సోదరులకు రైతు భరోసా ఎకరంకు :రూ.7500 రెండు పంటలకు కలిపి రూ.15వేలు సంవత్సరానికి అని గొప్పలు చెప్పి ఇప్పుడు సంవత్సరానికి రూ.12వేలతో సరి పెట్టిందన్నారు. ఆది కూడా అందరికి రాలేదని జనసేన పార్టీ మంథని నియోజకవర్గ నాయకులు కాల్వ రాజశేఖర్ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇంక రెండు లక్షలు రుణమాఫీ అన్నాడు సీఎం రేవంత్ రెడ్డి అదికూడా అరకొర సగానికి పైగా రాలేదని కౌలు రైతు లకు సంవత్సరానికి రూ.12వేలు అన్నాడు. నీటి మాటలే దీనసారి కూలీలు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ భూమిలేని నిరుపేద కుటుంబలకు ఆత్మీయ భరోసా పథకం ద్వారా సంవత్సరానికి రూ.12వేలు అన్నాడు. ఇప్పటి కైనా ప్రభుత్వం భూమి లేని హార్హులైన ఉపాధి కూలీల అకౌంట్ లో సంవత్సరానికి రూ.12వేలు జమ చేయాలని కూలీల పక్షాన జనసేన పార్టీ మంథని నియోజకవర్గం నాయకులు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎంపీడీఓ ఆఫీస్ ల ముందు ఉపాధి కూలీల తో ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.

ఉద్యమ నిరుద్యోగ కళాకారులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మహదేవపూర్

తెలంగాణ ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు సాంస్కతిక సారథిలో ఉద్యోగాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని ఉద్యమ నిరుద్యోగ కళాకారుడు రాజ్ సడవల్ రేలా ప్రభుత్వాన్ని కోరారు ఈ సందర్భంగా బుధవారం విలేకరులతో మాట్లాడుతూ గత ప్రభుత్వం తెలంగాణ సాంస్కతిక సారథిలో కేవలం 550 మందికి ఉద్యోగాలు కల్పించడం జరిగింది. కానీ ఇంకా ఎంతో మంది నిజమైన కళాకారులూ తెలంగాణ రాష్ట్ర సాధనకోసం ఉద్యమ సమయం లొ గోసి గొంగడేసి కాలిగజ్జె గట్టి డప్పు సంకనేసి ఊరు ఊరు పోయి పోరు పాటలు పాడితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిజమైన కళాకారులని గుర్తించలేదు అని వారు మాట్లాడారు రాష్టంలో ఇంకా ఎంతోమంది నిరుద్యోగ కళాకారులు కలనే నమ్ముకొని బతుకుతున్న కళాకారులు ఉపాధి లేక ఉద్యోగాలు లేక కళాకారుల కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి అని చెప్పారు కావున ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచన చేసి నిరుద్యోగ కళాకారులకు సాంస్కతిక సారథిలో ఉద్యోగాలు ఇప్పించి కళాకారుల కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వాన్ని కోరారు

బోరుబావికి ఎంపీడీవో భూమిపూజ

నవతెలంగాణ-మల్హర్‌రావు



మండల కేంద్రమైన తాడిచెర్లలోని గౌండ్లపల్లెకు గత రెండు వారాలుగా నీటి ఎద్దడి నెలకొనడంతో ప్రజలు తమ దాహార్తి తీర్చాలని రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దృష్టికి తీసుకపోయారు స్పందించిన మంత్రి భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మను ఆదేశించారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ డిఎంఎఫ్టి నిధుల ద్వారా గ్రామానికి నాలుగు బోరు బావులు మంజూరు చేసినట్లుగా ఎంపిడిఓ శ్యాంసుందర్ తెలిపారు.ఈ క్రమంలో పెద్దమ్మ తల్లి గుడి ప్రాంగణంలో ఒక బోర్ బావికి ఇటీవల పూజ నిర్వహించిన విషయం తెలిసిందే. బుధవారం గౌడ్స్‌పల్లెకు ఎంపిడిఓ,పంచాయతీ కార్యదర్శి మల్లికార్జున్, కాంగ్రెస్ నాయకులు మరో బోర్ బావికి భూమిపూజ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి జిల్లా ఎస్సిసెల్ అధ్యక్షుడు దండు రమేష్,కాంగ్రెస్ నాయకులు తిర్రి సమ్మయ్య,రావుల అంజయ్య,పల్లెర్ల మధు,కుంట సది,గోపగాని రాజయ్య, చంద్రమొగిలి,తిరుపతి, సత్యనారాయణ, పల్లెర్ల కవిత,జీపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

నవతెలంగాణ-టేకుమట్ల

టేకుమట్ల మండల పరిధిలోని టేకుమట్ల వెలిశాల పంగిడిపల్లి గ్రామాలలోని గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో 315 వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న రాచరికపు వ్యవస్థ నీడలో జమీందారుల జాగీర్ధాలను అరాచకాలను సహించలేక కత్తి పట్టిన బహుజన వీరుడు అని కొనియాడారు ఏకమై పోరాడితేనే రాజ్యాధికారం సాధించవచ్చని నిరూపించిన సామాన్య బహుజన వీరుడు సర్వాయి పాపన్న రఘునాథపల్లి మండలం కిలాసపూర్ ను కేంద్రంగా చేసుకొని మొగలుల ఆధిపత్యాన్ని ఎదిరించి గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన వీరుడు అని కొనియాడారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్ కార్మిక శాఖ మండల అధ్యక్షులు నేరెళ్ల రామకష్ణగౌడ్ కత్తి సంపత్ గౌడ్ చిరంజీవి గౌడ్ పైడిపల్లి కిరణ్ గౌడ్ బండి శీను గౌడ్ బీనవేని శంకర్ గౌడ్ రాజయ్య గౌడ్ శ్రీను గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్‌కు నివాళి

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోనీ కల్లుగీత కార్మిక సొసైటీ ఆవరణలో బుధవారం గౌడ సంఘం అధ్యక్షుడు మాదాసు రవి గౌడ్ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 315 వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో కేజీ కేఎస్ జిల్లా అధ్యక్షుడు బత్తిని శివశంకర్ గౌడ్. మాజీ సర్పంచులు నారగాని దేవేందర్ గౌడ్. మోటపోతుల శివశంకర్ గౌడ్, గౌడ సంఘం జిల్లా నాయకులు ల్యాదళ్ల సమ్మయ్య గౌడ్, గుర్రం తిరుపతి గౌడ్, పాలకవర్గ ఉపాధ్యక్షులు కమిటీ సభ్యులు మాజీ సొసైటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

మహబూబాబాద్

గురువారం | ఎప్రిల్ 03, 2025 | www.navatelangana.com

గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి రూ.30 వేలు విరాళం అందజేత

నవతెలంగాణ-మరిపెడ



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం రాంపురం గ్రామంలో యాదవ సంఘం కమిటీ ఆధ్వర్యంలో శ్రీగంగమ్మ తల్లి ఆలయ నిర్మాణం చేపట్టారు. ఈ నూతన ఆలయ నిర్మాణానికి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయం సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావును బుధవారం మరిపెడ మండలం బీచ్ రాజుపల్లి గ్రామంలో యాదవ సంఘం కమిటీ సభ్యులు కలిసి సహాయ సహకారాలు అందించాలని కోరారు. దీంతో వెంటనే స్పందించిన గుడిపూడి నవీన్ రావు గుడి నిర్మాణానికి రూ.30 వేలు విరాళం అందించారు. ఈ సందర్భంగా గుడిపూడి నవీన్ రావుని యాదవ సంఘం కమిటీ సభ్యులు ప్రత్యేకంగా అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొమ్ము నరేష్, కొమ్ము చంద్రశేఖర్, కోడి శ్రీకాంత్, వల్లపు లింగయ్య, కొమ్ము లింగయ్య, కొమ్ము ఉప్పలయ్య, కొమ్ము ఐలయ్య, కోడి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డీఎంహెచ్‌వోను కలిసిన గిరిజన నాయకులు

నవతెలంగాణ-తొర్రూర్

మహబూబాబాద్ జిల్లా నూతన డీఎంహెచ్‌వోగా బాధ్యతలు స్వీకరించిన భూక్య రవిరాథోడ్‌ను బుధవారం తొర్రూరు గిరిజన నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా తొర్రూర్ మండల గిరిజన సమన్వయ కమిటీ అధ్యక్షుడు ధారావత్ జైసింగ్ నాయక్ మాట్లాడుతూ గిరిజన బిడ్డ జిల్లా డీఎంహెచ్‌వో బాధ్యతలు స్వీకరించడం సంతోషకరమన్నారు. జిల్లాలో మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రాజ్ కుమార్ జాదవ్, ధరావత్ బాలు, ధారావత్ శశి తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆకలి తీరుస్తున్న ప్రభుత్వం

● యువనేత నూకల అభినవరెడ్డి

నవతెలంగాణ-మరిపెడ

పేదల ఆకలి తీర్చడానికే రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుందని డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ యువ నేత నూకల అభినవరెడ్డి అన్నారు. బుధవారం మరిపెడ మండలం .పురుషొత్తమాయగూడెం గ్రామంలో సన్నబియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించారు. వారి వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యాకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీఎస్‌వో పరీక్షలో శ్రీచైతన్య విద్యార్థుల విజయ దుందుభి

నవతెలంగాణ-మహబూబాబాద్



శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థినీవిద్యార్థులు ఇటీవల జరిగిన ఐఎన్‌టీఎస్‌వో సెకండ్ లెవెల్‌లో 342 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి, ఘనమైన విజయాన్ని అందుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ దాసరి మధు తెలిపారు. బుధవారం కళాశాల ఏర్పాటు చేసిన సమావేశంలో మధు మాట్లాడారు జనవరి మాసంలో జరిగిన సెకండ్ లెవెల్ ఎగ్జామ్ కి 542 మంది విద్యార్థులు పాఠశాల నుంచి హాజరవగా అందులో 342 మంది సెకండ్ లెవెల్‌లో అర్హత సాధించగా, అందులో ఒక మెగా గ్రాండ్ ప్రైజ్ లెనోవో ల్యాప్‌టాప్, ఆల్ ఇండియా ఫస్ట్ ప్రైజ్ ఒకటి, ఆల్ ఇండియా సెకండ్ ప్రైసెస్ ఇద్దరు విద్యార్థులు, మూడవ బహుమతి ఇద్దరు విద్యార్థులు, నాలుగవ బహుమతి ఒకరు, ఐదవ బహుమతి ముగ్గురు విద్యార్థులు సాధించగా, కన్సోలేషన్ ప్రైజులు 103, స్పెషల్ ప్రైజులు 8 మందికి, 221 మందికి గోల్డ్ మెడల్స్ సాధించి మహబూబాబాద్ చరిత్రలోనే అద్భుతమైన ఘట్టాన్ని ఆవిష్కరించారని తెలిపారు పాఠశాల ఆవరణలో జరిగిన అభినందన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధు తెలియజేశారు. ఈకార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, శ్రీవిద్య, డీజీఎం చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, పార్వతీ, కృష్ణ గౌతమి, డీన్ నరేష్, సి.బ్యాచ్, ఇన్‌ఛార్జ్ లక్ష్మీనారాయణ, ప్రైమరీ ఇన్‌ఛార్జ్ సుస్మిత , ఒలింపియాడ్ ఇన్‌ఛార్జ్‌లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలి

● రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్ చంద్ర

నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ ప్రక్రియ సాఫీగా జరగాలని మరిపెడ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ శరత్ చంద్ర డీలర్లకు సూచించారు. బుధవారం మరిపెడ మండలం వీరారం, భూక్యతండ రేషన్ దుకాణాలను ఆర్ఐ ముందుగా సందర్శించారు. కోటాకు అనుగుణంగా బియ్యం నిలువలపై ఆరా తీశారు. ఆయా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్ల తనిఖీ చేసి, దానికి అనుగుణంగా బియ్యం స్టాక్ వివరాలను పరిశీలించారు. అనంతరం స్థానిక నాయకులు, డీలర్లతో కలిసి లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు.

ట్రైకార్ రుణాలను లబ్ధిదారుల ఖాతాలో వెంటనే జమ చేయాలి: టీజీఎస్

నవతెలంగాణ-మహబూబాబాద్



బకాయి పడ్డ ట్రైకార్ రుణాలను లబ్ధిదారుల ఖాతాలో వెంటనే జమ చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు బానోతు వెంకన్న నాయక్, భూక్య హరినాయక్‌లు డిమాండ్ చేశారు. తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లో పరిపాలన విభాగ అధికారికి మెమోరాండం అందేశారు. ఈసందర్భంగా గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బానోతు వెంకన్న నాయక్, భూక్య హరినాయక్‌లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తక్షణం ట్రై కార్ సంస్థలో పెండింగ్ లో ఉన్న రూ.219 కోట్ల రుణాలను విడుదల చేసి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా నాయకులు మాలోత్ కిషన్ నాయక్, పార్వతి, కిరణ్‌నాయక్, శంకర్ నాయక్, హుస్సేన్ నాయక్, గోరిసిక్ వాడి, నాయకులు లావుడియా, హరిలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి: కలెక్టర్

నవతెలంగాణ-గార్ల:

వసతి గృహ విద్యార్థులకు పరిశుభ్రమైన వాతావరణంలో నాణ్యమైన భోజనాన్ని అందించాలని, నాసిరకం, నాణ్యతా లేమితో కూడిన పదార్థాలను ఎట్టి పరిస్థితుల్లో వినియోగించకూడదని జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ బుధవారం స్దానిక గిరిజన ఆశ్రమ, కేజీబీవీ పాఠశాలలు, ఎస్సీ బాలికల, బాలుర వసతి గహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో వసతి గృహాల అధికారులు రాధికా, ఉషారాణి, ధనలక్ష్మి, వీరన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

● మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్

నవతెలంగాణ-పెద్దవంగర:



రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పేదలకు పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకమని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, పార్టీ సీనియర్ నాయకులు తోటకూరి శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలంలోని వడ్డెకొత్తపల్లి, పోచారం, రామచంద్రుతండా, గంట్లకుంట గ్రామాల్లో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆర్ఐ భూక్యా లష్కర్‌తో కలిసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల కోసం మహత్తరమైన పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం త్వరలోనే అర్హులైన పేద ప్రజలందరికి రేషన్ కార్డులను కూడా అందజేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు సీతారాంనాయక్, ముత్తినేని శ్రీనివాస్, బండారి వెంకన్న, జాటోతు వెంకన్న, మోహన్‌రావు, కిసాన్‌సెల్ అధ్యక్షుడు కాలేరు కరుణాకర్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మద్దెల యాకన్న, వేముల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎరుకల సమ్మయ్య గౌడ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు చెరుకు సత్యం, గ్రామ పార్టీ అధ్యక్షుడు ముత్తినేని సోమన్న, గౌరవ అధ్యక్షులు ఎండీ. ముక్తార్ పాషా, ఉపాధ్యక్షుడు కన్నె సతీష్, ప్రధాన కార్యదర్శి బండి లచ్చయ్య, మాజీ ఎంపీటీసీ ఈరెంటి అనురాధ శ్రీనివాస్, గ్రామ సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ కొండ్రాతి శ్రీనాథ్, తాటిపాముల సంపత్, నాగరాజు, మహేష్, సోమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉచిత కంటి ఆపరేషన్ నిర్వహించడం అభినందనీయం

● ఎస్సై రమేష్ బాబు

నవతెలంగాణ-నెల్లికుదురు

ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి ఆపరేషన్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని నెల్లికుదురు ఎస్సై హెచ్.రమేష్ బాబు అన్నారు. నెల్లికుదురు ప్రగతి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం బుధవారం శంకర కంటి ఆసుపత్రి వారి సహకారంతో స్థానిక విశ్రాంతి భవనం ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి సేవా సమితి వ్యవస్థాపకుడు గద్దల జాన్ తో కలిసి వారు మాట్లాడారు. తొలుతగా జ్యోతి ప్రజ్వలన చేసి క్యాంపును ప్రారంభించారు. ప్రగతి సేవా సమితి ఉమ్మడి వరంగల్ జిల్లాలో గత 30 ఏళ్లుగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక ఆర్థిక అక్షరాస్యత కోసం ప్రగతి సేవా సమితి పనిచేస్తుందని తెలిపారు. ప్రస్తుతం ప్రగతి సేవా సమితి ఆర్థిక అక్షరాస్యత తో పాటు అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని చెప్పారు. ఈ ఉచిత కంటి వైద్య శిబిరంలో 105, మందికి పరీక్షలు చేయగా 50 మందిని శంకర కంటి ఆస్పత్రి హైదరాబాద్‌కు ఆపరేషన్ కోసం పంపామన్నారు. ఇలాంటి కార్యక్రమం ప్రగతి సేవా సమితి ఆధ్వర్యంలో చేయడం సంతోషమని ఇంకా ప్రజలకు అవసరపడే కార్యక్రమాలు ఎన్నో చేయాలని ఎస్సై రమేష్ బాబు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రగతి సేవా సమితి ప్రోగ్రాం మేనేజర్ గద్దల రామ్మూర్తి, తొర్రూరు క్లస్టర్ మేనేజర్ చెడుపాక వెంకన్న, ఎఫర్ట్ సంస్థ కో-ఆర్డినేటర్ వంగాల రవీందర్, నరసింహుల పేట, మండల కో-ఆర్డినేటర్ డి.సుస్మిత, మండల, విలేజ్ కో-ఆర్డినేటర్స్ చెడుపాక కవిత, బొల్లంపల్లి సంధ్య, చినపాక మహేశ్వరి, బండి రాధిక, ఎరుపుల మహేంద్ర, ఎఎన్ఎంలు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర మహాసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-తొర్రూర్

ఎప్రిల్ ల్ 5 వ తేదీన నారాయణ పేట్ జిల్లా కేంద్రంలో జరిగే తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర 2వ మహాసభలలో కార్మిక వర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియా బీకు పిలుపునిచ్చారు. రాష్ట్ర మహాసభ గోడపత్రికను తొర్రూర్ డివిజన్ కేందంమైన తొర్రూర్‌లో బుధవారం విడుదల చేశారు. ఈకార్యక్రమంలో జీపీ కార్మిక యూనియన్ మండల అధ్యక్షులు గుండాల సోమనర్సయ్య, ఉపాధ్యక్షులు తండా లింగయ్య, సహాయ కార్యదర్శి పైడిపల ప్రమోద్, గౌస్, నరసయ్య వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

నీటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు చేపట్టండి

● నగర మేయర్ గుండు సుధారాణి

నవతెలంగాణ-వరంగల్



ప్రజలకు నీటి ఇబ్బందులు కలుగ కుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరం లో నీటి సరఫరా తీరును పరిశీలించే క్రమంలో మేయర్ బుధవారం నగర పరిధి లోని వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ తో పాటు ధర్మ సాగర్ నుండి 1000 ఎంఎల్‌డీ డయా పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా జరిగే వాల్వ్ ను కడిపికొండ రాజీవ్ గృహ కల్ప ప్రాంతం లో మేయర్ ఆకస్మికం గా సందర్శించి పరిశీలించారు. ఈకార్యక్రమంలో ఈఈలు శ్రీనివాస్, రవికుమార్, సంతోష్‌బాబు, మహేందర్, మాధవీ, లత, డీఈ సారంగం, ఏఈలు రామన్న, మొజామిల్, మేనక, హబీబ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



రోళ్లకల్ ప్రభుత్వ పాఠశాలలో నీటి శుద్ధి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని రోళ్లకల్ ప్రాథమికోన్నత పాఠశాలలో బుధవారం కమ్యూనిటీ ప్యూర్ వాటర్ సంస్థ (కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ఫౌండేషన్) ఆధ్వర్యంలో మంచినీటి జలశుద్ధి కేంద్రాన్ని (వాటర్ ప్లాంట్) మండల విద్యాశాఖ అధికారి జి.లింగారెడ్డి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెల్లోజు సురేష్‌బాబు, పాఠశాల అమ్మ ఆదర్శ పాఠశాల చైర్ పర్సన్ ఎం.సుశీల, ఉపాధ్యాయులు ఎల్.విష్ణువర్ధన్, వి.సంపత్, బి.జలేందర్, వి.అరవిందకుమార్, గ్రామ ప్రజలు, మహిళా సంఘాల సభ్యులు, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-1లో 86వ ర్యాంకు సాధించిన పాలిటెక్నిక్ విద్యార్థి విలాయత్‌అలీ

నవతెలంగాణ-వరంగల్



ఐనవోలు మండలం, పున్నేలు గ్రామానికి చెందిన మహమ్మద్ మహబూబ్ అలీ దంపతుల కుమారుడు మహమ్మద్ విలాయత్ అలీ పట్టుదల తో తెలంగాణ రాష్ట్ర గ్రూప్-1 పరీక్షల్లో రాష్ట్ర స్థాయిలో 86వ ర్యాంక్ సాధించడం పట్ల బంధువు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.వరంగల్ గవర్నమెంట్ పాలిటెక్నిక్‌లో 2015-2018 బ్యాచ్‌లో మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తి చేసిన అనంతరం, శ్రీనిధి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో బీటెక్ చదివారు. అనంతరం ఒక ప్రముఖ మల్టీనేషనల్ కంపెనీలో రెండు సంవత్సరాలు పనిచేసి, ఉన్నత లక్ష్యాన్ని సాధించేందుకు ఉద్యోగానికి రాజీనామా చేసి గ్రూప్-1 పరీక్షలకు తీవ్రంగా కృషి చేశారు.తన నిరంతర సాధనతో బీసీ-ఈ కేటగిరీలో రాష్ట్ర స్థాయిలో 2వ ర్యాంక్, జోనల్ స్థాయిలో 1వ ర్యాంక్ సాధించారు.

సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి

నవతెలంగాణ-పర్వతగిరి



మండల కేంద్రంలో బుధవారం సర్దార్ సర్వాయి పాపన్న వర్ధంతి సందర్భంగా తెలంగాణ గౌడ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పట్టాపురం ఏకాంతం పాల్గొని సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో తెలంగాణ గౌడ సంఘం మండల అధ్యక్షులు రంగు జనార్దన్, మండల ఉపాధ్యక్షులు రంగు కుమార్‌స్వామి(దేవా ఫర్టిలైజర్), బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు రంగు కుమార్, నాయకులు బూర శ్యామ్, సొసైటీ అధ్యక్షులు పుల్లూరి సారయ్య బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మెరుగు వెంకటేశ్వర్లు, పుల్లూరి సతీష్, ముంజ శ్రావణ్, చిర్ర గణేష్, ఊరుగొండ కుమార్, రంగు సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

● ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

నవతెలంగాణ-వర్ధన్నపేట



ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ అధిష్టానం ప్రజలను చైతన్యం చేయాలని పిలుపునిచ్చిందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం దేశ చరిత్రలో కొన్ని సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న ఎస్సీ వర్గీకరణ ప్రత్యేక తీర్మానం పెట్టి అమలుచేసిన ఘనత ఏరాష్ట్రంలో లేదని బడుగు, బలహీన వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ముందుంటుందని, చరిత్రలో మరిచిపోని రోజు ఎబీసీడీ వర్గీకరణ అన్నారు. చట్టసభల్లో బీసీ బిల్లుతో పాటు ఎబీసీడీ వర్గీకరణ అమలు చేసి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు కోసం ఒక్కొక్కటిగా 6 గ్యారంటీలు అమలు పరుస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు చీకటి ఒప్పందంతో కాంగ్రెస్‌పై అసత్యపు ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారన్నారు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రతిపక్ష అబద్ధపు మాటలను తిప్పి కొట్టడంతో పాటు ప్రజలను చైతన్యవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈసమావేశంలో కాంగ్రెస్ అధికార ప్రతినిధి నిమ్మని శేఖర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మైస సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పత్రి భానుప్రసాద్, జిల్లా ఎస్సీ సెల్ నాయకులు తుల్ల రవి, మాజీ జడ్పీటీసీ కమ్మగోని ప్రభాకర్‌గౌడ్, నాయకులు పోశాల వెంకన్న, శ్రీపాద, సతీష్, తీగల సునీత, అక్బర్, మాజీ ఎంపీటీసీ నిరంజన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్టీ జిల్లా మండల, గ్రామస్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు



తెలుగు సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని మేడపల్లి గ్రామంలో తెలుగు సంవత్సర మెపా క్యాలెండర్‌ను మెపా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ సంకెళ్ల మహేందర్ ముదిరాజ్, ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (మెపా) ఆధ్వర్యంలో బుధవారం తెలుగు సంవత్సర మెపా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మెపా సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్ రాష్ట్ర కన్వీనర్ సంకెళ్ల మహేందర్ హాజరై మాట్లాడారు. ముదిరాజుల విద్య, ఉద్యోగ సాధికారత సాధన దిశగా అడుగులు వేయాలని అందుకు మెపా సహకారం ఎల్లవేళలా ఉంటుందని, రూరల్ గ్రామాలలోని విద్యార్థులకు స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లయితే అభివృద్ధి సాధిస్తారన్నారు. రాబోయే తరాలకు మెపా దిక్సూచిగా మారుతుందన్నారు. ఈకార్యక్రమంలో మండల నాయకులు తాడబోయిన స్వామినాథన్, గండె రాజు, గొర్రె రాజు, సంకెళ్ల సదయ్య, ఓం ప్రకాష్, శివ కుమార్, ముదిరాజ్ కుటుంబీకులు తదితరులు పాల్గొన్నారు.

సన్న బియ్యం పథకాన్ని పేదలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-పర్వతగిరి

రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ చింతనెక్కొండ గ్రామశాఖ అధ్యక్షులు ఒరుగంటి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పల్లెపాటి రాంచందర్‌రావు అన్నారు. గ్రామంలో బుధవారం స్థానిక రేషన్ షాపులలో సన్న బియ్యం పథకాన్ని వారు ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు పల్లెపాటి గురువారావు, చలపతిరావు, నాయకులు పాయిలి రాములు, గాడుదుల రవి, రేషన్ డీలర్లు తాళంశెట్టి శంకర్, పూజారి రాజు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేసుకుంటే వెంటనే బిల్లు మంజూరు చేస్తాం

● ఎంపీడీవో శంకర్ నాయక్

నవతెలంగాణ-పర్వతగిరి

లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్లు త్వరగా పూర్తి చేసుకుంటే వెంటనే బిల్లు మంజూరు చేస్తామని ఎంపీడీవో శంకర్‌నాయక్ తెలిపారు. మండలం లోని పైలెట్ ప్రాజెక్టుకు ఎన్నికైన పర్వతగిరి మండలం జమాల్ పురం గ్రామంలో బుధవారం మరి కొన్ని ఇండ్లకు కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు జున్ను కనకయ్య యాదవ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు భైరబోయిన సదయ్య, కారింగుల కిషన్ ముగ్గు, భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో భాగంగా ఎంపీవో శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి దివ్యలతో కలిసి ఇందిరమ్మ ఇండ్లను ఆయన పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో శంకర్ నాయక్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు త్వరగా బేస్ మెంట్ పూర్తి చేసుకుంటే, వెంటనే మొదటి విడత బిల్లు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు.

ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

అడవిలోని సహజ, ఖనిజ సంపాదన కాపాడుకునేందుకు పోరాడుతున్న వారిపై కేంద్ర ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో సాగిస్తున్న హత్యకాండను వెంటనే నిలిపివేయాలని న్యూ డెమోక్రసీ జిల్లా నాయకుడు రాచర్ల బాలరాజు డిమాండ్ చేశారు. బుధవారం వరంగల్ హెడ్ పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో ఈనెల 8న హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ వద్ద జరపనున్న ప్రజా ధర్నా గోడపత్రికను ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో న్యూడె మోక్రసీ జిల్లా నాయకులు గంగుల దయాకర్, ఎలకంటి రాజేందర్, బండి కోటేశ్వరరావు, బన్న నరసింగం, మన్నె కరుణాకర్, ఎండీ.అక్బర్, బండి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.



శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయానికి గంట వితరణ

నవతెలంగాణ-పర్వతగిరి

మండలం లోని వడ్లకొండ గ్రామంలో శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం నూతన నిర్మాణ, ప్రతిష్ఠ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ పర్వత గిరి బూత్ కన్వీనర్ పోకల శంకర్-మమత దంపతులు బుధవారం ఆలయంలో ప్రతిష్ఠించనున్న అష్టధాతువులతో తయారు చేసిన ఐదు కిలోల గంటను ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ అమడగాని రాజు యాదవ్, మాజీ ఎంపిటిసి అత్తి రేవతి, వడ్డే కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఆర్ఎస్ గడువు పొడిగింపు

నవతెలంగాణ-వరంగల్

అనుమతి లేని ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకో వడానికి 2020లో వెయ్యి రూపాయలతో దర ఖాస్తు చేసుకున్నారు. కాంగ్రెస్ సర్కార్ 25 శాతం రాయితీతో మార్చి 31కి వరకు ఇచ్చిన గడువు ముగిసింది. సాంకేతిక కారణాలవల్ల సైట్ సమస్యలు తీవ్రమవడంతో పాటు ఏదైనా కార ణాలతో తప్పులు దొర్లితే సవరించుకోవడానికి కూడా అవకాశం లేకుండేది. విషయం తెలుసుకున్న ప్రభుత్వం సవరణ చేసుకోవడానికి అవకాశం ఇవ్వడంతో చాలామంది ఎల్ఆర్ఎస్ చేసుకో వడానికి ఎక్కువమంది ఉత్సాహం చూపడంతో ఎల్ఆర్ఎస్ చేసుకోవడానికి ప్రభుత్వం ఏప్రిల్ 30 వరకు గడువును పొడిగించిందని ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరి దాన కిషోర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.